సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 20 సెప్టెంబర్ 2022 మంగళవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 218

# గోబెల్స్ తాత జగన్‌రెడ్డి!



- సిగ్గూ, లజ్జా లేకుండా కియా పరిశ్రమను కూడా మీ ఖాతాలో వేసుకుంటారా?
- ఎవరికో పుట్టిన బిడ్డను మీ బిడ్డగా చెప్పుకోవడానికి సిగ్గనిపించడం లేదా?
- విధ్వంసమే అజెండాగా పాలన సాగిస్తున్న మీరు పారిశ్రామిక ఉద్ధారకులా?
- అదే నిజమైతే స్టార్టప్ ర్యాంకింగ్స్‌లో చివరిస్థానంలో ఎందుకు?
- ఎంఎస్ఎంఇలకు ఇచ్చింది 680 కోట్లు... 2,500 కోట్లు ఇచ్చామని తప్పుడు ప్రచారం
- అమర్ రాజా, జువారీ సిమెంట్స్‌లను మూసేయాలని చూడటం ప్రోత్సాహకమా?
- టిడిపి హయాంలో 5.13లక్షల ఉద్యోగాలిచ్చారని చెప్పింది వాస్తవం కాదా?
- ఇంకా ఎంతకాలం అబద్ధాలు, అవాస్తవాలతో జనాన్ని మభ్యపెడతారు జగన్‌రెడ్డీ?

4,5

# ఎండ్లబండి కాడెలాగి టిడిపి సభ్యుల వినూత్న నిరసన



- ఎద్దులను అరెస్టుచేసి రైతును కొట్టిన పోలీసులు
- పోలీసులతో లోకేష్ వాగ్వావాదం... ప్రదర్శనగా అసెంబ్లీకి
- పోలీసుల కళ్లుగప్పి అసెంబ్లీ ఆవరణకు తెలుగురైతులు
- పోలీసులపై చర్యలు తీసుకోవాలన్న అచ్చెన్నాయుడు

6

# మహాపురుషుడి మైలురాళ్లు



## రైతు వాహనం

అధికారంలోకి రాగానే
ట్రాక్టర్‌ల పై పన్ను
తొలగించిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్

# మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## సీయం ఈపై పథకం...

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువతకు
స్వయం ఉపాధి కల్పనకు
15 మంది సభ్యుల గ్రూపుకు
2 లక్షల వరకు 37,885
గ్రూపులకు 1996
డిసెంబర్ 1న మంజూరు చేశారు
మన చంద్రన్న

- టి.డి. జనార్థన్




# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

| | | |
|---|---|---|
| తేది | : | 10-11-2017 |
| స్థలం | : | కడప జిల్లా, ఎర్రగుంట |
| హామీ | : | చదువుల విప్లవం, ఉద్యోగాల విప్లవం తీసుకొస్తా |

## 96 95% హామీల అమలు అంటే ఇదేనా?

- తక్కువకు అమ్మాల్సి వస్తే సర్కారే కొనుగోలు
- రైతు భరోసా కింద ప్రతి రైతన్నకు రూ.50 వేలు
- బాబు రుణమాఫీ వడ్డీలకు కూడా సరిపోలేదు
- ఎన్నికలయ్యే సరికి మీకున్న రుణం మొత్తాన్ని మీ చేతికే ఇస్తాం.. అవ్వాతాతలకు రూ. 2 వేల పింఛన్
- గ్రామ సెక్రటేరియట్ ఏర్పాటు... పథకాలన్నీ అక్కడే మంజూరు చేస్తాం
- అందరికీ ఆరోగ్య భద్రత.. కిడ్నీ బాధితులకు పెన్షన్
- చదువుల విప్లవం, ఉద్యోగాల విప్లవం తీసుకొస్తాం
- ఖాళీగా ఉన్న 1.42 లక్షల ఉద్యోగాల భర్తీ
- పద్ధతి ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ
- నిరుపేదలకు 25 లక్షల ఇళ్లు కట్టిస్తాం
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే చూడలేకే అసెంబ్లీ బహిష్కరణ.. ఆ సమయంలో మా పార్టీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల పల్లెబాట

(ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి

ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తా... ముందే రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తానని ... పార్టీ అధ్యక్షుడు, శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. అంతకన్నా తక్కువ రేటుకు అమ్మే పరిస్థితి రాకుండా చూస్తామని, ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే తమ ప్రభుత్వమే కొంటుందని భరోసానిచ్చారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వారితో మమేకం అయ్యేందుకు ఆయన తలపెట్టిన

మిగతా 2వ పేజీలో ▶

**ఫాతిమా విద్యార్థులకు న్యాయం చేయండి**

- సర్కారుకు వైఎస్ జగన్ డిమాండ్
- తమకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందంటూ జగన్‌కు విన్నవించిన ఫాతిమా విద్యార్థులు

6వ

## నేడు

అమ్మఒడి-నాన్న బుడ్డి, నాసిరకం మధ్యాహ్న భోజనం, జె-ట్యాక్స్‌తో పరిశ్రమల పరార్ వంటి వాటితో రాష్ట్రంలో విధ్వంసకర విప్లవం సృష్టించారు.

# మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# గోబెల్స్ తాత జగన్‌రెడ్డి!

- సిగ్గూ, లజ్జా లేకుండా కియా పరిశ్రమను కూడా మీ ఖాతాలో వేసుకుంటారా?
- ఎవరికో పుట్టిన బిడ్డను మీ బిడ్డగా చెప్పుకోవడానికి సిగ్గనిపించడం లేదా?
- విధ్వంసమే అజెండాగా పాలన సాగిస్తున్న మీరు పారిశ్రామిక ఉద్ధారకులా?
- అదే నిజమైతే స్టార్టప్ ర్యాంకింగ్స్‌లో చివరిస్థానంలో ఎందుకు నిలిచారు?
- ఎంఎస్ఎంఇలకు ఇచ్చింది 680 కోట్లు... 2,500 కోట్లు ఇచ్చామని తప్పుడు ప్రచారం
- అమర్ రాజా, జువారీ సిమెంట్స్ లను మూసేయాలని చూడటం ప్రోత్సాహకమా?
- టిడిపి హయాంలో 5.13లక్షల ఉద్యోగాలిచ్చారని చెప్పింది వాస్తవం కాదా?
- ఇంకా ఎంతకాలం అబద్ధాలు, అవాస్తవాలతో జనాన్ని మభ్యపెడతారు జగన్ రెడ్డీ?
- అసెంబ్లి సాక్షిగా సీఎం అబద్ధాలు-వాస్తవాలు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అబద్ధాలు చెప్పడంలో గోబెల్స్‌ను మించిపోయారు. ప్రజాస్వామ్య దేవాలయం లాంటి అసెంబ్లీలో తాము చేయని దానిని చేసినట్లుగా లెక్కల్లో కలిపేసుకొని తప్పుడు లెక్కలతో మరోమారు రాష్ట్రప్రజానీకాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎడారి జిల్లాగా పేరొందిన అనంతపురంలో చంద్ర బాబునాయుడు కియా, జాకీ వంటి పరిశ్రమలను తెచ్చి కమిషన్ల కోసం ఆయా పరిశ్రమదారులను బెది రించిన మీరు పరిశ్రమల ఉద్ధారకులు చెప్పుకోవడం చూసి ఆ పైలోకంలో ఉన్న గోబెల్స్ సిగ్గుతో తలదించుకుంటున్నారు. మూడున్నరేళ్లలో ఒక్కటంటే ఒక్కటి చెప్పుకోదగ్గ పరిశ్రమను రాష్ట్రానికి తేలేని జగన్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో తెచ్చిన ప్రతిష్టాత్మక పరిశ్ర మలను సిగ్గూ, లజ్జా లేకుండా తమవిగా చెప్పుకుంటు న్నారు. ఎంఎస్ఎస్ఇలు, పరిశ్రమలను తాము ఎంత గానో ప్రోత్సహించామని కాకిలెక్కలు చెబుతున్న జగన్ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన స్టార్టప్ ర్యాంకింగ్‌లో ఆంధ్రప్రదేశ్ అథమస్థానంలో ఎందుకు ఉందో కూడా చెబితే బాగుండేది. మీ కారణంగా రాష్ట్రం విడిచి వెళ్లిన ప్రతిష్టాత్మక పరిశ్రమలైన లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఆసియన్ పేపర్ మిల్స్, బిఆర్ షెట్టి, ట్రై టాన్ ఎలక్ట్రిక్ కార్లు, హెచ్ పిసిఎల్, హెచ్‌ఎస్ బిసి, ఐబిఎం, ఫిన్ టెక్ వ్యాలీ వంటి పరిశ్రమలు తమ ప్రతి పాదనలు విరమించుకొని పారిపోయారో చెబితే బాగు ండేది. అలాగే మీ ఇసుక దోపిడీ కారణంగా రోడ్డున పడ్డ 50లక్షలమంది భవన నిర్మాణ కార్మికులు, కమిష న్ కోసం మీరు గొంతు నులిమి రోడ్డున పడేసిన లక్ష మంది సినిమా కార్మికుల గురించి కూడా చెప్పాల్సింది జగన్ రెడ్డీ? అయితే ఒక్క విషయంలో మాత్రం జగన్ రెడ్డిని మేం అభినందిస్తున్నాం. అబద్ధాలను అచ్చుగుద్ది నట్లు నిజాలు ప్రజలను చెప్పడంలో ఆయనను మించి న వారు బహుశా సమకాలీన రాజకీయాల్లో మరెవ రూ ఉండరు. అయితే జగన్ రెడ్డి తప్పుడు మాటలకు గత ఎన్నికల్లో మోసపోయిన విజ్ఞులు, చైతన్యవంతు లైన ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరోమారు మోసపోవడా నికి సిద్ధంగా లేరన్న విషయాన్ని ఆయన గుర్తిస్తే మం చిది. పారిశ్రామిక పెట్టుబడులపై అసెంబ్లీలో జగన్ రెడ్డి చెప్పిన అబద్ధాలు-అసలు నిజాలను ప్రజల ముం దు ఉంచుతున్నాం. ఎవరు ఉద్ధారకులో,ఎవరు విధ్వం సకులు తీర్పునివ్వాల్సింది 5కోట్ల మంది ప్రజలే.

## పరిశ్రమలు పెట్టుబడులపై ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పిన అబద్ధాలు - వాస్తవాలు

**అబద్ధం-1:** ఎంఎస్ఎంఈ రంగానికి రూ.2,500 కోట్ల ఇన్సెంటివ్‌లు ఇచ్చాం, చిన్న తరహా పరిశ్రమ లను ప్రోత్సహిస్తున్నాం. క్రమం తప్పకుండా ప్రతి ఏటా ఇన్సెంటివ్‌లను విడుదల చేస్తున్నాం. ఎంఎస్ ఎంఇలపై ప్రత్యేక ధ్యాస పెట్టాం. అక్షరాల రూ.2858 కోట్లకు పైగా ఇన్సెటివ్‌లు పారిశ్రామిక రంగానికి మన ప్రభుత్వం ఇస్తే.. ఇందులో ఒక్క ఎంఎస్ఎంఈ రంగానికి మాత్రమే రూ.2500 కోట్లు ఇచ్చాం. చంద్రబాబు హయాంలో రూ.2,200 కోట్లు బకాయిలు ఉన్నాయి.

**వాస్తవం:** అబద్ధాలను అందంగా వండి వడ్డించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిట్ట.గత మూడేళ్లలో గత ఏడాది సెప్టెంబర్‌లో ఒకేఒక సారి మాత్రమే అరకొరగా ఇన్సెంటివ్‌లు విడుదలచేశారు. ఎంఎస్ ఎంఇలు,స్పిన్నింగ్ మిల్లులకు సుమారు 2వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉండగా, 1124 కోట్లు ఇస్తున్నట్లు ఫుల్ పేజి ప్రకటనలు ఇచ్చి... చివరకు రూ.680 కోట్లు ఇచ్చి మిగతా సొమ్ము కరెంటు బిల్లుల్లో జమచేస్తామని చెప్పారు. ఆ సొమ్ము కూడా ఇంతవరకు జమచేయలేదు.

**అబద్ధం-2:** చంద్రబాబునాయుడు ఎంఎస్ఎంఇ రం గాన్ని ఖూనీ చేశారు. మేం ప్రోత్సహకాలు ఇచ్చి వారికి దన్నుగా నిలుస్తున్నాం.

**వాస్తవం:** ఎంఎస్ఎంఇలకు చంద్రబాబునాయుడు హయాంలోగతంలో ఎన్నడూఇవ్వనివిధంగా ప్రోత్స హకాలు ఇచ్చారు. మొత్తం పరిశ్రమలకు 2014-19 నడుమ రూ.3675 కోట్ల రూపాయలు విడు దల చేస్తే, అందులో ఎంఎస్ఎంఇలకు 1,816 కోట్లు విడుదలచేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలో స్పష్టంగా పేర్కొన్నా రు. గత పరిశ్రమల మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన రాతపూర్వక సమాధానంలో టిడిపిహయాంలో 39,213 ఎంఎస్ఎంఇల ద్వారా 4,19,549 ఉద్యోగాలు, 237 భారీ అండ్ మెగా పరిశ్రమలద్వారా 93వేల 802 పరిశ్రమలు వచ్చా యని సెలవిచ్చారు. మీరు అసెంబ్లీ సాక్షిగా టిడిపి ప్రభుత్వంపైన, చంద్రబాబునాయుడుపై విషయం చిమ్ముతున్నారనడానికి ఇంతకంటే ఏం సాక్ష్యం కావాలి?

**అబద్ధం-3:** 'గడిచిన మూడేళ్లో అభివృద్ధి దిశగా అనేక అడుగులు పడ్డాయి. బల్క్ డ్రగ్స్ కోసం దేశంలో 17 రాష్ట్రాలు పోటీపడ్డాయి. 17 రాష్ట్రాలతో పోటీ పడి బల్క్‌డ్రగ్స్ పార్క్ సాధించాం. బల్క్‌డ్రగ్ పార్క్ వద్దని చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుతో 30వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. బల్క్‌డ్రగ్ పార్క్ వల్ల ఎలాంటి పొల్యూషన్ ఉండదు.

**వాస్తవం:** కాకినాడ తీరంలో బల్క్ డ్రగ్ పార్కువల్ల పర్యావరణం దెబ్బతిని మత్స్యసంపదకు ముప్పువా టిల్లుతుందని, లక్షలాది మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటుందని మాత్రమే యనమల లేఖరాశారు. దీనివల్ల ల్యాండ్, ఎయిర్, వాటర్ పొల్యూట్ అవు తుంది.ప్రమాదకరం కావడంతో యూరప్, కెనడా, ఆస్ట్రేలియాలు బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వకూడదని నిర్ణయించారు.

అసలు విషయమిటంటే తమ బినామీ అరబిందో సంస్థకు లబ్ది చేకూర్చేందుకు, కేంద్రం ఇచ్చే వెయ్యి కోట్ల ఇన్సెంటివ్‌లు కొట్టేసేందుకు వేసిన పన్నాగమే ఇది. అన్ని భద్రతా ప్రమాణాలతో గతంలో ఇక్కడ దివీస్ ఫార్మాకు ఇస్తే అనుమతిస్తే ప్రతిపక్షనేత జగ న్‌రెడ్డి హెచ్చరీలకు ముప్పుఏర్పడుతుందని పాదయా త్రలో గగ్గోలు పెట్టారు. ఫార్మా పరిశ్రమకంటే బల్క్ డ్రగ్ ఎన్నోరెట్లు ప్రమాదకరమైంది.ఇప్పుడు పొల్యూ షన్ ముఖ్యమంత్రికి ఎందుకు గుర్తురావడం లేదు?



# గోబెల్స్ తాత జగన్‌రెడ్డి!

**అబద్ధం-4:** కొద్ది రోజుల క్రితమే గ్రానైట్ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ప్రకటించాం. 75శాతం ఉద్యోగాలన్నీ కూడా స్థానికులే ఇవ్వాలని చట్టం చేశాం కాబట్టి..ఆబాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేకదృష్టిపెట్టాం.పారదర్శకంగా పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తున్నాం. మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నాం. అందుకే ప్రభుత్వంపై ఓ కాన్ఫిడెన్స్ పెరిగింది.

**వాస్తవం:** భారీగా పెంచిన రాయల్టీలు, కక్షసాధింపుతో మూసివేసిన గ్రానైట్ యూనిట్ల కారణంగా ఒక్క ప్రకాశం జిల్లాలోనే 50వేలమంది ఉపాధి కోల్పోయారు. ఇంకా సిగ్గులేకుండా గ్రానైట్ పరిశ్రమను ప్రోత్సహించామని చెబుతారా? గతంలో పరిమాణం ఆధారంగా రాయల్టీ నిర్ణయిస్తే, ప్రస్తుతం వెయిట్ ఆధారంగా రాయల్టీ నిర్ణయించి పరిశ్రమ పై కోలుకోలేని దెబ్బతీశారు. దీనివల్ల దాదాపు 50 శాతానికిపైగా రాయల్టీ చార్జీలు పెరిగాయన్న వాస్తవం.

**అబద్ధం-5:** మా ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తోంది. చంద్రబాబు హయాంలో పారిశ్రామికవేత్తలకు ఎందుకు కాన్ఫిడెన ఇవ్వలేకపోయారు. కారణం నాకు ఎంత అంటూ కమీషన్లు తీసుకోవడం వల్లే పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి గతఐదేళ్లు రాలేకపోయారు. మేం పరిశ్రమదారుల్లో నమ్మకాన్ని కలిగిస్తున్నాం.

**వాస్తవం:** లక్షలాదిమందికి ఉపాధి కల్పించే అమర్ రాజా,జువారీ సిమెంట్స్ వంటి వాటిని కక్షపూరితంగా రద్దుచేసి కార్మికులను రోడ్డున పడేయాలని చూశారు.మీరు పరిశ్రమల ఉద్ధారకులా? టిడిపి హయాంలో అనంతపురంలో కియా, జాకీ, చిత్తూరులో అపోలో టైర్స్, ఫాక్స్ కాన్, కార్బన్, డిక్సన్ వంటి పరిశ్రమలను తెచ్చారు. మీరు తెచ్చిన సూట్‌కేసు కంపెనీల్లాంటివి కాదు.

- అనంతపురంలో పేజ్ ఇండస్ట్రీస్ పెట్టాలనుకున్న జాకీ బనియన్లు, డ్రాయర్ల పరిశ్రమ కూడా వైసిపి నేతల దందాలకు భయపడి పరారైంది. ఈ కంపెనీకి టిడిపి ప్రభుత్వ హయాంలోనే భూకేటాయింపులు చేసినా కమిషన్లకోసం వేధించి పారదోలారు.
- ఫార్చ్యూన్ - 500 కంపెనీల్లో ఒకటైన ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ విశాఖలో భారీగా పెట్టుబడి పెట్టేందుకు టిడిపి ప్రభుత్వ హయాంలో ఒప్పందం కుదిరింది. ఈ కంపెనీ వస్తే రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణమే మారిపోయేది.

**అబద్ధం-6:** వైసిపి ప్రభుత్వ ప్రోత్సాహకర విధానాల వల్ల మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ ఏడాది జూన్ వరకు ఉత్పత్తి ప్రారంభించిన భారీపరిశ్రమలు 99ఉన్నాయి.ఇందులో పెట్టుబడులు రూ.46,280కోట్లు కాగా,వాటి ద్వారా 60,241 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాయి.ఎంఎస్ఎంఈలో మరో 35181ఉత్పత్తి ప్రారంభించాయి. వీటిలో రూ.9742 కోట్ల పెట్టుబడులతో అక్షరాల 2,11,374 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయి.

**వాస్తవం:** తెలుగుదేశం హయాంలో దాదాపు చివరి దశ నిర్మాణంలో ఉన్న పరిశ్రమలను స్టిక్కర్లు వేసుకోవడానికి అలవాటుపడిన జగన్‌రెడ్డి తమ ఖాతాలో వేసుకున్నారు. ఎటువంటి సిగ్గూ, లజ్జా లేకుండా 13,500 కోట్లరూపాయల విలువైన కియా పరిశ్రమను కూడా తామే తెచ్చామని చెప్పుకున్నారు. ఇంతకంటే దారుణమేమైనా ఉంటుందా?

**అబద్ధం-7:** పారిశ్రామిక రంగంపై మన ప్రభుత్వం చూపిన చొరవతో పెట్టుబడులు వెల్లువలా వచ్చాయి. ఏటా సగటున మెరుగైన పెట్టుబడులు సమకూరాయి.భారీపరిశ్రమల్లో రూ.41,241కోట్లు పెట్టుబడులు వచ్చాయి. చంద్రబాబు హయాంలో ఐదేళ్లలో రూ.59,960 కోట్లతో పెట్టుబడులు వచ్చాయి. వైసిపి హయోంలో ఏటా 12,700 కోట్లరూపాయల భారీపరిశ్రమలు వస్తే, చంద్రబాబు హయాంలో ఏటా సగటున రూ.11,994 కోట్ల పెట్టుబడులు మాత్రమే సమకూరాయి.




**వాస్తవం:** టిడిపి హయాంలో గౌతమ్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పిన 237 భారీ పరిశ్రమలు కాకుండా, 1,70,036 కోట్ల రూపాయల విలువైన 91 భారీ, మెగా పరిశ్రమలు స్టేట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ బోర్డులో అనుమతిపొంది ప్రభుత్వం దిగిపోయేనాటికి వివిధ స్టేజిల్లో ఉన్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంలో ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. జగన్‌రెడ్డి చెబుతున్న ఏటా 11వేల 900 కోట్లరూపాయల పరిశ్రమలు మాత్రమే టిడిపి హయాంలో వచ్చాయన్న మాట పచ్చి అబద్ధం.

**అబద్ధం-8:** రాష్ట్రంలో మూడు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి జరుగుతోంది.వీటిని సాధ్యమైనంత వేగంగా పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రెండు స్కిల్ యూనివర్సిటీలు, 30 స్కిల్ పాలిషింగ్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నాం.

**వాస్తవం:** పారిశ్రామిక కారిడార్లను తెలుగుదేశం హయాంలోనే ప్రారంభించి భూసేకరణ పనులు వేగవంతంచేశారు. రాష్ట్రంలోని మూడు కారిడార్లలో జగన్‌రెడ్డి వచ్చాక కనీసం 50శాతం భూసేకరణ కూడా పూర్తిచేయలేదు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో 10వేల ఎకరాలు అవసరమని కేంద్రం చెబితే తొలుత ఇస్తామని అంగీకరించి, తర్వాత 5వేల ఎకరాలు మాత్రమే ఇస్తామని, మిగిలాది తాము అభివృద్ధి చేసుకుంటామని చెప్పారు. ఇలాగైతే కష్టమని కేంద్రమంత్రి పార్లమెంటు సాక్షిగా సమాధానమిచ్చారు. ఇదేనా కారిడార్ల అభివృద్ధి అంటే?

**అబద్ధం-9:** స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి మనకు 3,97,128 ఉద్యోగాలు ఉన్నాయి. 2014-2019 వరకు చంద్రబాబు హయాంలో 34,108 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ మూడేళ్ల కాలంలోనే 2,06,638 మందికి ఉద్యోగాలు ఇచ్చాం. అంటే సగం ఉద్యోగాలు మనమే ఇచ్చాం. ఇవికాక కాంట్రాక్ట్ రంగంలో 37,908, అవుట్ సోర్స్ రంగంలో 3,71,777 మందికి ఉద్యోగాలు ఇచ్చాం. మొత్తంగా 6,16,323 మందికి ఉద్యోగాలు ఇచ్చాం.

**వాస్తవం:** స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ గ్రామ సచివాలయాలు, వాలంటర్లతో వైసిపి కార్యకర్తలతో నెట్ వర్క్ ఏర్పాటుచేసుకొన్నారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్లకు కలిపి 3,70,000 ఉద్యోగాలిచ్చినట్లు చూపుతున్నారు. ఇక ఆర్టీసిని విలీనం చేసిన చూపి అప్పటికే ఉన్న 51వేల ఉద్యోగాలను కొత్తగా ఇచ్చినట్లు చూపుతునారు. ఇక మందుషాపుల్లో కలెక్షన్ల కోసం పెట్టుకున్న జగన్‌రెడ్డి మనుషులను కూడా అవుట్ సోర్సింగ్‌లో చూపుతున్నారు. అవుట్ సోర్సింగ్‌లో 3,71,777 ఉద్యోగాలిచ్చామని చెబుతున్న జగన్... కేవలం 91వేల మందిని మాత్రమే ఆప్కాస్ కిందకు చేర్చడం ఏమిటి? దీనినిబట్టే ఆయన చెబుతున్నదంతా అవాస్తమని తేలడం లేదా? దాదాపు రెండున్నర లక్షలమందికి పైగా ఉన్నత ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దిన టిడిపి హయాంలో స్కిల్ డెవలప్ మెంట్ వ్యవస్థపై విషం చిమ్మి కొత్తగా తాము స్కిల్ డెవలప్ సెంటర్లు పెట్టామని చెప్పడం మభ్యపెట్టడమే.

**అబద్ధం-10:** స్వయం ఉపాధి రంగంలో ఏకంగా 55,57,939 మందికి స్వయం ఉపాధి రంగంలో మనం చేయిపట్టుకుని నడిపిస్తున్నాం.

**వాస్తవం:** జగన్‌రెడ్డి ప్రభుత్వం గతమూడేళ్లుగా చేపట్టిన అవినీతి, విధ్వంసక విధానాల కారణంగా రాష్ట్రంలో ఒక్కభవన నిర్మాణరంగంలోనే 50లక్షలమంది ఉపాధి కోల్పోయారు. ఇవిగా అమరావతిలో పనులు నిలిపివేయడంవల్ల 60వేలమంది కార్మికులు పొరుగురాష్ట్రాలకు వలసవెళ్లారు.రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక 10లక్షల కోట్లరూపాయల విలువైన పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లి కోటిమందికి పైగా ఉపాధి అవకాశాలు కోల్పోయారు.

**అబద్ధం-11:** కోవిడ్ సమయంలో నిర్వహించిన పారిశ్రామికర్వేలో ఏపీ నంబరవన్ స్థానంలో నిలిచింది.

**వాస్తవం:** 2020-21లో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి రేటు-3.26గానమోదైతే కోవిద్‌లో కూడామేమే ముందున్నామని సిగ్గులేకుండా చెబుతున్నారు. కరోనా కారణంగా పరిశ్రమలను మూసివేయాల్సివచ్చింది,కనీసం విద్యుత్ చార్జీలైనా మినహాయించండి మహాప్రభో అని కోరితే కనీస కనికరం లేకపోగా... చివరకు అవి తీసుకొచ్చి ప్రోత్సాహకాల్లో కలపడం మీరు పారిశ్రామికవేత్తలకు చేసిన మహోపకారం జగన్‌రెడ్డీ?

# ఎండ్లబండి కాడెలాగి టిడిపి సభ్యుల వినూత్న నిరసన

◆ ఎద్దులను అరెస్టుచేసి రైతును కొట్టిన పోలీసులు ◆ పోలీసులతో లోకేష్ వాగ్వావాదం... ప్రదర్శనగా అసెంబ్లీకి
◆ పోలీసుల కళ్లుగప్పి అసెంబ్లీ ఆవరణకు తెలుగురైతులు ◆ పోలీసులపై చర్యలు తీసుకోవాలన్న అచ్చెన్నాయుడు

అమరావతి: అసెంబ్లీ సమీపంలో ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద రైతు ద్రోహి జగన్ అంటూ టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎడ్లబండ్లతో వినూత్న నిరసన చేపట్టారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నేతృత్వంలో తొలుత ఎద్దుల బండిపై ప్రదర్శనగా అసెంబ్లీకి వెళ్లేందుకు ప్రయత్నించగా... తెలుగుదేశం శాసనసభాపక్షం నిరసన ర్యాలీపై పోలీసుల ఆంక్షలు విధించారు.

ఎడ్లబండిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎద్దులను పోలీసులు కొట్టి తరిమేయడంతో పోలీస్ స్టేషన్ నుంచి ఎడ్ల బళ్లను టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెడపై ఉంచుకొని రోడ్డుపైకి వచ్చారు. ఎడ్లకు బదులు ఎమ్మెల్యే, ఏమెల్సిలే కాడె తగిలించుకుని బండిని లాగారు. ఎడ్ల బళ్లపై పోలీసు ప్రతాపం ఏమిటంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎడ్లను అరెస్టు చేయటమేంటంటూ పోలీసులతో నారా లోకేష్ వాగ్వివాదానికి దిగారు. ఎడ్లబండి కాడె మోస్తూ లోకేష్, అచ్చెన్నాయుడు, రామానాయుడు, చినరాజప్ప, ఇతర ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. పోలీసు వలయాన్ని ఛేదించుకుని అసెంబ్లీ ప్రధాన ద్వారం వరకూ ఎడ్ల బండిని లాక్కుంటూ వెళ్లారు. అసెంబ్లీ సమీపానికి వెళ్లాక గిట్టుబాటు ధర ఎక్కడ జగన్? రైతు దోపిడీ కేంద్రాలుగా మారిన ఆర్బీకేలు, విత్తనాలు, ఎరువులు ఇవ్వలేని చెత్త ప్రభుత్వం, డ్రిప్ ఇరిగేషన్‌ని నిర్వీర్యం చేసిన జగన్ సర్కార్, ధాన్యం బిల్లులు ఎప్పుడు చెల్లిస్తావ్ జగన్, కౌలు రైతులకు భరోసా ఎక్కడ? ఈ క్రాప్ అక్రమాలపై చర్యలేవి? పంట నష్టం... దక్కని సాయం, రైతు ద్రోహి జగన్, మోటార్లకి మీటర్లు...రైతుల మెడలో ఉరి తాళ్లు, దివాలా తీసిన ఆక్వా రంగం, రైతు భరోసా కాదు రైతు దగా, జగన్ పాలనలో క్రాప్ హాలిడే అంటూ నినాదాలు చేస్తూ టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్లకార్డులు చేతబూని నిరసన తెలిపారు. ఒకవైపు ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగుతుండగానే టిడిపి ఎమ్మెల్యేలు హౌస్‌లో నిరసన కొనసాగించారు. చివరకు మధ్యాహ్నం 2.30గంటల ప్రాంతంలో ఆందోళన చేస్తున్న టిడిపి సభ్యులను ఒకరోజు పాటు స్పీకర్ సస్పెండ్ చేశారు.

## అసెంబ్లీని తాకిన తెలుగురైతు నిరసన

తెలుగురైతు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ఏపీ అసెంబ్లీని తాకింది. తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పోలీసు వలయాన్ని ఛేదించుకుని అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, రైతు నాయకులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నయి. కొద్దిసేపు అసెంబ్లీ మార్గంలో వాహనాలు నిలిచిపోయాయి. మర్రెడ్డి శ్రీనివాసరెడ్డితోపాటు ఇతర రైతు నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. సచివాలయం సమీపంలోని విద్యుత్ సబ్ స్టేషన్ గోడదూకి ఒక్కసారిగా రైతులు అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నం చడంతో పోలీసు నివ్వెర పోయారు. పోలీసులతో తోపులాటలో పలువురు తెలుగు రైతులకు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆటోలో విజయవాడలోని ప్రైవేటు ఆస్పత్రికి తెలుగు రైతుల తరలించారు.






## అంతా బాగుంటే ఎందుకు పంట విరామం ప్రకటించాల్సి వచ్చింది?

వ్యవసాయంపై చర్చ సమయంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్వాకం వల్లే పంట విరామం ప్రకటించాల్సి వచ్చిందని అన్నారు. రైతు భరోసా రూ. 15 వేలు ఇస్తామని రూ. 7,500 ఇచ్చి మోసం చేశారు, ఈ క్రాప్ బుకింగ్ కోసం కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటాయి, మోటార్లకు మీటర్లు పెట్టి ఉచిత విద్యుత్‌కు మంగళం పాడారని అన్నారు. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ లేదు, ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో పాలన చేస్తోందని దుయ్యబట్టారు. రైతుల ఆత్మహత్యల్లో మూడోవ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండవ స్థానంలో ఏపీ ఉందని తెలిపారు.

## పోలీసులపై చర్య తీసుకోవాలి: అచ్చెన్నాయుడు డిమాండ్

టీడీపీ నిరసనకు ఎడ్ల బండి ఇచ్చిన రైతును సీఐ తీవ్రంగా కొట్టారు, రైతుపై చేయిచేసుకున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. తెలుగుదేశం నిరసనకు ఎడ్ల బండి ఇచ్చిన రైతును సీఐ తీవ్రంగా కొట్టారు. రైతులపై పోలీసులు ప్రతాపం చూపడం దారుణమన్నారు. శాసనసభా పక్ష ఉపనాయకుడు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ...ప్రభుత్వం దుర్మార్గపు చర్యల వల్లే రాష్ట్రంలోని పలుజిల్లాల్లో రైతులు పంట విరామం ప్రకటించాల్సి వచ్చిందని అన్నారు. పార్టీ సీనియర్ శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఉన్న కోటరీ వల్లే రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. 3ఏళ్లుగా వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. మూగజీవాల్ని పోలీసులు తరమటం దుర్మార్గమని అన్నారు. ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు మాట్లాడుతూ... పశువుల పట్ల కూడా ప్రభుత్వానికి కనికరం లేదు.రైతు సమస్యల పట్ల నిరసనను కూడా అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు.

## సంక్షోభంలో సంక్షేమం నినాదంతో నేడు ఛలో అసెంబ్లీ

అమరావతి: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాలకు జగన్ రెడ్డి చేసిన మోసాన్ని నిరసిస్తూ మంగళవారం ఛలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. మూడున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి సంక్షేమ పథకాలను, సంక్షేమ రంగాన్ని నిర్వీర్యం చేసిందని టీడీపీ మండిపడింది. నవరత్నాల పేరుతో బడుగుల సంక్షేమానికి మరణశాసనం రాశారని ధ్వజమంది. సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాల ప్రజలంతా పాల్గొనాలని టీడీపీ పిలుపునిచ్చింది.

## పోలవరంపై అసెంబ్లీ సాక్షిగా

# జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారం



- నిర్వాసితులకు రూ.10 లక్షల హామీ ఏమైంది?
- ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే డయాఫ్రం వాల్ దెబ్బతిందన్న ఐఐటిహెచ్
- ప్రాజెక్టు ఎత్తుపై కేసీఆర్‌తో కుమ్మక్కు
- కమిషన్ల కక్కుర్తితో కాంట్రాక్టర్ మార్పు.. పనుల్లో జాప్యం
- మండిపడిన టీడీపీ ఎమ్మెల్యేలు నిమ్మల, గోరంట్ల



అమరావతి: బహుళార్థ సాధక పోలవరం ప్రాజక్టుపై అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పచ్చి అబద్దాలు వల్లెవేసినట్లు తెలుగుదేశంపార్టీ సీనియర్ శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిర్వాసితులకు న్యాయం చేయమని ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నకు డొంకతిరుగుడు సమాధానం చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని రామానాయుడు మండిపడ్డారు. ఆయన మాటలు యథాతథంగా .... ప్రతిపక్షపార్టీ నాయకులను అసెంబ్లీ నుంచి బయటకు పంపి ఇష్టానుసారంగా మాట్లాడుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు. జగన్‌రెడ్డి తన పాదయాత్రలో పోలవరం దగ్గరకు వెళ్ళినపుడు పునాదులు కూడా వేయలేదన్నారు. అయితే, అప్పటికే డయా ఫ్రం వాల్ నిర్మాణం శరవేగంతో సాగుతోంది. డయా ఫ్రం వాల్ భూగర్భంలో నిర్మాణం అవుతుందనే కనీస జ్ఞానం కూడా జగన్మోహన్‌రెడ్డికి లేదు. అసెంబ్లీలో కాపర్ డ్యాం, స్పిల్ వే గురించి జగన్‌రెడ్డి మాట్లాడుతుంటే అసెంబ్లీకి రావణాసురుడు వచ్చి రామాయణం చెబున్నట్లుగా ఉంది. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పోలవరంపై నీలినీడలు అలుముకుని ప్రాజెక్ట్ ప్రశ్నార్థకంగా మారింది. 2004 నుంచి 2014 వరకు కేవలం 7శాతం పనులు పూర్తి అయ్యాయి. 2014-19 వరకు చంద్రబాబు హయాంలో 71శాతం పనులు పూర్తయ్యాయి. ఒక్కరోజులోనే 32,350 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీటుని వేసిన రికార్డు గిన్నిస్ బుక్‌లో నమోదైంది. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత మూడున్నరేళ్లలో 4 శాతం పనులని మాత్రమే పూర్తి చేయడానికి ఆపసోపాలు పడుతున్నారు. ఇదే విషయాన్ని కేంద్ర జలశక్తి సంఘం ఇచ్చిన నివేదికలో పేర్కొంది. డయా ఫ్రం వాల్ ఎక్కడ నిర్మిస్తారో ముఖ్యమంత్రికి తెలియదు. డయా ఫ్రం వాల్ ఏ ప్రాజెక్ట్ కు ఉంటుందో నీటి పారుదల శాఖా మంత్రికి తెలీదు. డయా ఫ్రంవాల్ ప్రతి ప్రాజెక్ట్ కు ఉంటుందని చెప్పి ప్రస్తుత నీటి పారుదలమంత్రి అంబటి అభాసుపాలయ్యారు.

### రివర్స్ టెండరింగ్ కాదు రిజర్వ్ టెండరింగ్

నిబంధనలకు విరుద్ధంగా పోలవరానికి రివర్స్ టెండరింగ్ పేరుతో రిజర్వ్ టెండరింగ్‌కు పాల్పడ్డారు. కాంట్రాక్టర్‌ను మారిస్తే ప్రాజెక్టు భద్రత ఎవరు కల్పిస్తారని పీపీఏ ప్రశ్నించినా పట్టించుకోలేదు. పీపీఏ సీఈవో ఆర్.కె. జైన్ ఆగస్టు 16, 2019న "ఏజెన్సీని మార్చడం కరెక్టు కాదు. మారిస్తే ప్రాజెక్టు ప్రమాదంలో పడుతుంది. కనీసం కొన్ని నెలల పాటైనా ఏజెన్సీని మార్చవద్దు" అని హెచ్చరించినా పెడచెవిన పెట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగానే 2020 వరదల్లో డయాఫ్రం వాల్ దెబ్బతిందని ఐఐటీ హైదరాబాద్ స్పష్టం చేసింది. 2020 జూన్, 2022 డిసెంబర్‌కు పూర్తి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రగల్భాలు పలికారు. 2020 వరదల్లో డయాఫ్రం వాల్ దెబ్బతింటే 2022 డిసెంబరు నాటికి పూర్తి చేస్తామని ఎలా చెబుతారు? అంటే అసెంబ్లీని తప్పు దోవపట్టించావని నిరూపణ అయ్యింది. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. డయాఫ్రం వాల్ ఉందా లేదా మీకు తెలియదా? స్పష్టం చేయాలి.

పోలవరం బాధితులకు 2016లో ఎకరాకు రూ. 19 లక్షలు ఇస్తామన్నారు, తరువాత రూ. 10 లక్షలన్నారు, ఇప్పుడు రూ.3 లక్షలని మాట మారుస్తూ మడమ తిప్పారు. నిర్వాసితులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.10 లక్షలు ఇవ్వమని నేడు అసెంబ్లీలో ప్రశ్న వేస్తే, రూ.10 లక్షలు ఇస్తానని హామీ ఇవ్వలేదని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు బొంకుతున్నారు. ఆయన చెప్పిన వెంటనే ముఖ్య మంత్రి లేచి రూ.10 లక్షలు హామీ ఇచ్చానని జీవో అసెంబ్లీలో చూపించారు. జూన్ 30, 2021న జీవోను చూపించారు. నేడు సెప్టెంబరు 19, 2022 అంటే ఇప్పటికి 16 నెలలు అయినా ఆ జీవో ప్రకారం ఏ ఒక్క నిర్వాసితుడికి సాయం అందలేదని మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఉత్తుత్తి జీవో విడుదల చేశారు. అందులో ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. సాక్షాత్తు అసెంబ్లీలో రూ.10 లక్షల హామీనివ్వలేదని ఇరిగేషన్ మంత్రి చెప్పారంటే ముఖ్యమంత్రి మీద మంత్రికి నమ్మకం లేదని తేలిపోయింది. ముఖ్యమంత్రిని మంత్రే నమ్మకపోతే ఇక ప్రజలేం నమ్ముతారు.

(మిగతా వివరాలు 8వ పేజీలో)

### అవగాహనలేకుండా మాట్లాడిన జగన్‌రెడ్డి

పోలవరం గురించి అసెంబ్లీసాక్షిగా జగన్‌రెడ్డి అవగాహనలేకుండా మాట్లాడారు. స్పిల్ వే ముందు నిర్మించాలని, తరువాత కాపర్ డ్యాం, డయా ఫ్రంవాల్ నిర్మించాలని నీతులుచెప్పారు. చంద్రబాబునాయుడు 2020 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్ట్‌ని పూర్తిచేయాలనే లక్ష్యంతో కాపర్ డ్యాం, డయా ఫ్రం వాల్, స్పిల్ వే, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ ఏకకాలంలో సమాంతరంగా పనిచేస్తేనే దాన్ని పూర్తిచేయడానికి వీలవుతుంది. అందువల్లే ఒకేసారి పనులు ప్రారంభించి వేగంగా చేపట్టారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అర్థాంతరంగా పనులని నిలిపివేశారు. వరదలతో ముంచెత్తే పోలవరాన్ని ప్రత్నామ్నాయ ఏర్పాట్లు చేయకుండానే 2019లో పనులునిలిపివేయడం ప్రాజెక్ట్‌నాశనం అవడానికి కారణమని ఐఐటీ హైదరాబాద్ పీపీఏకు నివేదిక పంపింది. పోలవరం ప్రాజెక్ట్ డయా ఫ్రంవాల్ దెబ్బ తినడానికి ప్రకృతి కారణం కాదు, మానవ వైఫల్యం అని ఆనివేదికలో ఐఐటీ స్పష్టం చేసింది. 2019 మే నెలకు కాపర్ డ్యాం 80శాతం పనిపూర్తియింది. ఆ కాపర్ డ్యాం పనులు చేసిన ఏజెన్సీ కొనసాగుంటే నెల రోజుల్లో ఆ కాపర్ డ్యాం 2019 జూన్ నాటికి పూర్తి అయిఉండేది. గోదావరికి 2020లో వరదలొచ్చాయి. 2019మే నెల నుంచి 2020 జూలై వరకు దాదాపు 14నెలలు కాపర్ డ్యాం పనులు నిలిపివేయడం వల్ల డయా ఫ్రం వాల్ దెబ్బతిందని ఐఐటీ ఇచ్చిన నివేదకకు జగన్‌రెడ్డి ఏం సమా ధానం చెబుతారు? మిగిలిన 20శాతం పనులు పూర్తి చేయలేని జగన్‌కు పాలించే హక్కు లేదు. జులై 29, 2019న నవయుగ, ఎల్అండ్‌టీ, బెకం కంపెనీని టెర్మినేట్‌చేస్తూ అప్పటి చీఫ్ ఇంజనీర్ సుధాకర్‌బాబుకి నోటీస్‌ఇచ్చారు. 50లక్షల క్యూసెక్కుల నీటిని డైవర్ట్ చేసే నిర్మాణం స్పిల్ వే. జగన్‌రెడ్డి అధికారంలోకి రాక ముందు 2017-2018లో స్పిల్ ద్వారా నీటినిమళ్లించి ప్రాజెక్ట్‌ని కాపాడుకున్నాం. 2018లో 15లక్షల క్యూసెక్‌లనీటిని వచ్చినా కూడా డయా ఫ్రం వాల్‌కు గానీ, ప్రాజెక్ట్‌కు గానీ ఎటువంటి నష్టం జరుగకుండా స్పిల్ వే ద్వారా దారి మళ్లించాం.

# పోలవరంపై అసెంబ్లీ సాక్షిగా జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారం

## భూములు త్యాగం చేసిన రైతులకు అన్యాయం

పోలవరం కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు జగన్మోహన్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారు. నిర్వాసితులకు వరదలు వస్తే నిలువ నీడ లేక కొండల్లో, గుట్టల్లో తలదాల్చుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీసం ఆహారం, మంచినీళ్లు కూడా అందించలేకపోయారు. చంద్రబాబు పర్యటనకు వస్తున్నారని హడావుడిగా కొంత మందికి సాయం అందించారు. వరద సాయం కింద ఇక్కడ రూ.2వేలు ఇస్తుంటే పక్క రాష్ట్రం తెలంగాణ రూ.10వేలు సాయం అందించింది. 7ముంపు మండలాలను ఏపీలో విలీనం చేసినా వ్యతిరేకత రాలేదు. మొట్ట మొదటి సారిగా నిర్వాసితులకు చేసిన దగా, మోసం వల్ల వారు తాము ఇక్కడ ఉండలేమని, తమ మండలాలను తెలంగాణలో కలపమని ధర్నా, దీక్షలు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో వైసీపీకి పాలించే అర్హత ఉందా?

## నిధులు తెచ్చుకోలేకపోవడం జగన్‌రెడ్డి అసమర్థత

ప్రాజెక్టు అంచనాలో డీపీఆర్-2లో భాగంగా రూ.55,548 కోట్లు టీడీపీ హయాంలో కేంద్రం ఇవ్వడానికి అంగీకరించినట్లు జూన్ 06, 2019న విజయసాయిరెడ్డి రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చింది. అనుమతి వచ్చినా కూడా నిధులు తెచ్చుకోలేకపోతున్నారంటే వారి అసమర్థత కాదా? 31 మంది ఎంపీలుంటే మీ అస్తులు, మీ బెయిల్ కోసం పోలవరాన్ని తాకట్టు పెట్టే హక్కు మీకెక్కడిది? పోలవరం 45.75నుంచి 41.15కి ఎందుకు తగ్గిస్తున్నారని ప్రశ్నిస్తే మీకెక్కడ చెప్పారని అంటున్నారు. తెలంగాణ అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడుతూ పోలవరం రెండు, మూడు మీటర్లు తగ్గిస్తే తప్పేముందు అందుకు జగన్‌రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని అంటే, దానిని మీరెందుకు ఖండించలేదు. మీ కేసుల కోసం పోలవరాన్ని తాకట్టు పెట్టి బహుళార్థ సాధక ప్రాజెక్టును బ్యారేజీగా మార్చే కుట్ర జరుగుతోంది. 45.75 మీటర్ల దగ్గర నీరు 194టీఎంసీల నీరు నిల్వ ఉంటుంది. అదే 41.15మీటర్ల దగ్గర కేవలం 110 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంటుంది. 194టీఎంసీలుంటేనే ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి జలాలు వెళతాయి. రాయలసీమకు శ్రీశైలం నుంచి వెళతాయి. అదే విధంగా కృష్ణ, గోదావరి డెల్టాల స్థిరీకరణ అవుతుంది. నేడు ఎత్తును తగ్గిస్తే ప్రాజెక్టు బ్యారేజీగా మారుతుంది. అసెంబ్లీలో ప్రశ్నకు సమాధానం చెప్పలేక జగన్మోహన్‌రెడ్డి తోకముడిచారు. ప్రాజెక్టులకు మరమ్మతులు పట్టించుకోకపోవడంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 60 మంది చనిపోయారు. అదే విధంగా పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయి వందల టీఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయి. లాకులకు గ్రీజు పెట్టలేని వారు పోలవరం ఎలా పూర్తి చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పోలవరం అవినీతి మీద పెంటపాటి పుల్లారావు ఢిల్లీ హైకోర్టులో పిల్ వేశారు. పోలవరంలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు, పనులన్నీ కేంద్రం ఆధీనంలో జరగాయని కేంద్రం స్పష్టం చేసిందని రామానాయుడు చెప్పారు.

## చట్టసభలను అపహాస్యం చేస్తున్నారు: బుచ్చయ్యచౌదరి

చట్ట సభల్లో జరుగుతున్న విషయాల్ని ప్రజలు గమనించాలని కోరుతున్నాం. ముఖ్యమంత్రి, స్పీకర్ కలిసి చట్ట సభలని చట్టు బండలుగా మర్చారు. అబద్ధాల కోరు ముఖ్యమంత్రి శాసన సభని సినిమా హాల్‌గా మర్చారు. సినిమా వాళ్ళు సినిమా తీసి ఎడిట్ చేసినట్లు లేనిదాన్ని ఉన్నట్టు, ఉన్నదాన్ని లేనట్టు అబద్దాలు సృష్టించి ప్రచారం చేయడంలో అగ్రగన్యుడు జగన్‌రెడ్డి. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం. తెలుగుదేశం పార్టీ హయాంలో త్వరిత గతిన 72 శాతం పనులు పూర్తి చేశారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో కాల్వలు తవ్వి బిల్లులు చేసుకున్నారు తప్ప సివిల్ నిర్మాణాలులేవు.

## నమ్మించి నట్టేట ముంచారు!

టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 2014లో భూసేకరణ చేసిఎకరానికి రూ.14లక్షల చొప్పున నష్ట పరిహారంఇచ్చి అక్కడ పనులు ప్రారంభించింది. ఐదేళ్లలో 72శాతం పనులు పూర్తిచేసింది. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు హయాంలో దాదాపు రూ.6వేల కోట్లు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ఖర్చుపెట్టారు. ప్రతిపక్షంలో జగన్‌రెడ్డి ఉన్నప్పుడు రూ.లక్షా 50వేలు సరిపోవని,తాను అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.5 లక్షలు అదనంగా ఇస్తానని చెప్పి ప్రజలని నమ్మించి నేటికి ఒక్కరూపాయి చెల్లించకుండా మోసం చేశారు. రూ.19లక్షలు ఒక్కో ఎకరా నికి ఇస్తానని చెప్పారు. ఆ తరువాత రూ.10లక్షలు అన్నారు. నేడు జీవో ఇచ్చాను అంటూ తాంబూలాలు ఇచ్చాను తన్నుకు చావండి అనే రీతిలో జీవో ఇంప్లి మెంటేషన్‌లో లేదు. జగన్‌రెడ్డి పోలవరం ముంపు ప్రాంతాల ప్రజలని దగా చేశారు. ఏటీఎం అంటూ గతంలో తప్పుడు ప్రచారం చేశారు. నేడు కేంద్రాన్ని రూ.55వేల కోట్లు ఎందుకు డిమాండ్ చేస్తున్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇవ్వడానికి 2013లో వచ్చిన చట్టం ప్రకారం టీడీపీ ప్రయత్నిస్తూ కేంద్రాన్ని ఒప్పిం చడానికి అన్ని ప్రయత్నాలు చేస్తే జగన్‌రెడ్డి ఏటీఎం అంటూ ఆరోపణలు చేశారు. జగన్‌రెడ్డి తప్పుడు ప్రచా రాలు చేసి అధికారంలోకి వచ్చారు.

## వ్యక్తిగత ఎజెండాతోనే ఎత్తు కుదింపు

కేసీఆర్‌తో జగన్‌రెడ్డి లాలూచీపడి తన భూములని కాపాడుకోవడం కోసం వాళ్లు చెప్పినదానికి తలూపుతున్నారు. ప్రాజెక్ట్ ని 45.72 మీటర్ల నుంచి తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. 322టీఎంసీల నీటి సామర్థ్యమున్న ప్రాజెక్ట్‌ని కేవలం 91 టీఎంసీలకు తగ్గిస్తున్నారు. 41.5 మీటర్లు చేస్తే 20,946 కుటుంబాల్ని తరలించాలి. ఇప్పుడు 11,556 కుటుంబాల్ని మాత్రమే తరలించారు. 8,670 కుటుంబాల్ని తరలించలేదు. ఒక్క రూపాయి నష్ట పరిహారం చెల్లించలేదు. ప్రభుత్వానికి ప్రాజెక్ట్ మీద చిత్తశుద్ధి లేదు.

## కాంట్రాక్టర్లను ఎందుకు మార్చారు?

ప్రభుత్వం మారటంతోనే పాత కాంట్రాక్ట్ ఏజెన్సీలని రద్దు చేశారు. జగన్‌రెడ్డి బంధు వర్గానికి కాంట్రాక్టులని కట్టబెట్టారు. కృష్ణ పట్నం పోర్టుని వారికే కట్టబెట్టారు. మెగా కృష్ణారెడ్డి ఎవరు? ఆయన కంపెనీకి ఉన్న అర్హతలేమిటి? ఎల్అండ్ టీ, బావర్ కంపెనీలని తప్పించారు. జగన్‌రెడ్డి తెలివి తక్కువ పని వల్ల రెండు సంవత్సరాలు అయినా పవర్ ప్లాంట్ పూర్తి కాలేదు. చట్టసభలో జరుగుతున్న విషయాల్ని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ముఖ్యమంత్రి, స్పీకర్ కలిసి చట్ట సభలని చట్టుబండలుగా మార్చారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో కాల్వలు తవ్వి బిల్లులు చేసుకున్నారు తప్ప సివిల్ పనులు చేయలేదని, భూసేకరణ చేయలేదని బుచ్చయ్యచౌదరి చెప్పారు.

# వైసీపీ హత్యా రాజకీయాలకు పరమేశ్వర రెడ్డి హత్యే నిదర్శనం

### ఆ కుటుంబానికి అండగా టీడీపీ ◆ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి: కడప జిల్లా సింహాద్రిపురం మండలంలో టీడీపీ కార్యకర్త పరమేశ్వరరెడ్డి హత్య జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో విస్తరిస్తున్న ఫ్యాక్ష నిజానికి నిలువెత్తు నిదర్శనమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పరమేశ్వరరెడ్డి హత్యను తెలుగుదేశంపార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి ఫ్యాక్షన్ మనస్థత్వాన్ని, హత్యా ప్రవృత్తిని వైసీపీ నేతలు రాష్ట్ర వ్యాప్తం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా, సొంత నియోజకవర్గంలోనే హత్యలు చేస్తూ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు ప్రయత్నిస్తున్నానంటూ ప్రసంగాలివ్వడం హాస్యాస్పదం అన్నారు. హత్యా రాజకీయాలకు పాల్పడుతున్న జగన్‌రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పడం తథ్యం అని హెచ్చరించారు. పరమేశ్వరరెడ్డి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. హత్యచేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పరమేశ్వరరెడ్డి కుటుం బానికి తెలుగుదేశంపార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.



జాతీయం
NATIONAL NEWS

# కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేయనున్న శశిథరూర్

## సోనియా ఆశీస్సులున్నట్లు ప్రచారం

## రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ కూడా నామినేషన్ వేసేఅవకాశం



న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీచేసే అంశం దాదాపు ఖరారైపోయినట్లు భావిస్తున్నారు. రాహుల్‌గాంధీకి తిరిగి పార్టీ పగ్గాలు అప్పగించే ప్రయత్నాలు విఫలం కావడంతో అధ్యక్షుడి ఎన్నిక అనివార్యమైంది. ఏకాభిప్రాయ అభ్యర్థి లభించకపోతే వచ్చే నెల 17న ఈ పద వికి ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి మొదటి నుంచి ఆసక్తి చూపుతున్న శశిథరూర్ సోమవారం కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియాగాంధీని కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అధ్యక్షపదవికి పోటీ చేయాల నుకునే ఎవరైనా పోటీ చేయవచ్చని సోనియాతో పాటు జైరాం రమేష్ వంటి సీనియర్ నేతలు చెప్పారు. ఎన్నికలు పూర్తిపారదర్శకంగా నిర్వహిస్తామని కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షుడు కూడా స్పష్టంచేశారు. ఈ నేపథ్యంలో దీపేందర్ హుడా,జై ప్రకాశ్ అగర్వాల్, విజేందర్ సింగ్‌లతో కలిసి థరూర్ సోమవారం సోనియాను ఆమె నివాసంలో కలిశారు. తాను పోటీచేసే విషయం ప్రస్తావించగా,"ఎన్నికలు జరు గుతాయి.నిర్ణయం మీదే" అని ఆమె చెప్పినట్లు సమాచారం. దాంతో థరూర్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పక్కాగా పోటీ చేసేం దుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే, ఆయన ఇంకా అధికారికం గా ప్రకటించలేదు.ఎన్నికల్లో రాహుల్ గాంధీ పోటీ చేస్తే తాను తప్పుకుంటానని ఆయన గతంలో ప్రకటించారు. పార్టీలో సంస్కర ణలు అవసరమని శశిథరూర్ బహిరంగంగానే చెబుతూ వస్తున్నారు. మలయాళం డైలీ 'మాతృ భూమి'కి రాసిన కథనంలో.. పార్టీకి కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడమంటే పార్టీకి ఎంతో అవసరమైన పునరుజ్జీవ ప్రక్రియ ప్రారంభమైనట్లేనని పేర్కొన్నారు.



### అశోక్ గెహ్లాట్ పోటీ చేసే అవకాశం

కాగా, గాంధీ కుటుంబం రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ను అధ్యక్షునిగా చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. అయితే, ఆయన అందుకు సుముఖంగా లేరని తెలుస్తోంది. ఆయన పోటీచేసే అవకాశం ఉందని కూడా మరో కథనం వినవస్తోంది. అధ్యక్షపదవికి ఆయన నామినేషన్ దాఖలుచేసే అవకాశం ఉందని సమాచారం. 17న ఎన్నికలు జరిగితే రెండు రోజుల తర్వాత 19వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు.

## విద్యార్థినుల వీడియోల కేసు విచారణకు

# ప్రత్యేక దర్యాప్తు బృందం

**వీడియో తీసిన విద్యార్థిని, ఇద్దరు యువకుల అరెస్టు ♦ ఆందోళన విరమించిన చండీగఢ్ వర్సిటీ విద్యార్థినులు**



మొహాలీ: పంజాబ్‌లోని మొహాలీలో చండీగఢ్ యూనివర్సిటీలో విద్యార్థినులను నగ్నంగా వీడియోలు తీసిన కేసు విచారణకు ముగ్గురు మహిళా సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) సోమవారం ఏర్పాటు చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి గురుప్రీత్ కౌర్ డియో పర్యవేక్షణలో ఈ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. యూనివర్సిటీ హాస్టల్‌లోని విద్యార్థినులు స్నానాలు చేసే సమయంలో మరో విద్యార్థిని వీడియోలు తీసి సిమ్లాలో ఉన్న తన ప్రియుడు సన్నీ మెహతాకు పంపింది. అలా ఆ యువతి 60 వీడియోలు తీసినట్లు విద్యార్థినులు ఆరోపించారు. ఆ యువకుడు వాటిని పోర్న్ సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. దాంతో విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో శనివారం రాత్రి నిరసనలు చెలరేగాయి. యూనివర్సిటీ విద్యార్థినులు ఆదివారం పెద్ద ఎత్తు నిరసన తెలియజేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఆగ్రహంతో రెచ్చిపోయిన విద్యార్థినులు ఒక దశలో పోలీస్ వాహనాలను కూడా తగలబెట్టారు.

### తీవ్రంగా పరిగణించిన పంజాబ్ ప్రభుత్వం

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసును పంజాబ్ ప్రభుత్వం తీవ్రమైనదిగా పరిగణించి, వెంటనే స్పందించింది. వీడియోతీసిన విద్యార్థినిని పంజాబ్ పోలీసులు అరెస్టు చేయగా, సిమ్లాలో సన్నీ మెహతాను అతని స్నేహితుడు రాంకజ్ వర్మలను సిమ్లా పోలీసులు అరెస్టు చేసి, పంజాబ్ పోలీసులకు అప్పగించారు. విద్యార్థినుల పట్ల దురుసుగా ప్రవర్తించిన ఇద్దరు వార్డెన్‌ను విశ్వవిద్యాలయ అధికారులు సస్పెండ్ చేశారు.

### ఆందోళన విరమించిన విద్యార్థినులు

దర్యాప్తు పారదర్శకంగా చేస్తామని అధికారులు, పోలీసులు హామీ ఇవ్వడంతో విద్యార్థినులు కాస్త శాంతించారు. దర్యాప్తునకు సహకరిస్తామని వర్సిటీ యాజమాన్యం హామీ ఇవ్వడంతో విద్యార్థినులు సోమవారం తెల్లవారుజామున ఆందోళన విరమించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఈనెల 24 వరకు యూనివర్సిటీ తరగతులను రద్దు చేసింది. అంతేకాకుండా విద్యార్థుల డిమాండ్లు, సమస్యలు పరిష్కరించేందుకు ఓ కమిటీని కూడా ఏర్పాటు చేశారు.

### వరల్డ్ ర్యాంకింగ్ పొందిన యూనివర్సిటీ

చండీగఢ్ విశ్వవిద్యాలయానికి వరల్డ్ ర్యాంకింగ్ ఉన్నప్పటికీ ఓవిద్యార్థినిచేసిన నీచమైనచర్యలవల్ల దాని పరువుపోయింది. ప్రస్తుతం వర్సిటీలో 54 దేశాలకు చెందిన వారితోపాటు మొత్తం 30వేల మంది విద్యార్థుల పేర్లు నమోదైనట్లు చండీగఢ్ విశ్వవిద్యాలయం ప్రో-ఛాన్సలర్ ఆర్ఎస్ బావా తెలిపారు. ప్రతిష్ఠాత్మకమైన,అత్యంత గౌరవనీయమైన క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్‌లోకి కూడా ఈయూనివర్సిటీ అడుగు పెట్టింది.

### చండీగఢ్ పేరుకు కళంకం: ఎంపీ కిరణ్ ఖేర్

చండీగఢ్ యూనివర్సిటీలో జరిగిన పాశవిక ఘటన తనను కదిలించిందని స్థానిక ఎంపీ కిరణ్ ఖేర్ ట్విటర్‌లో పేర్కొన్నారు.ఈ యూనివర్సిటీ కారణంగా చండీగఢ్ నగరం పేరుకు కళంకం ఏర్పడుతున్నదన్నారు. ఘటనపై భగవంత్ మాన్ నేతృత్వంలోని పంజాబ్ ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.






## అశ్రునయనాల నడుమ క్వీన్ ఎలిజబెత్ అంత్యక్రియలు

**హాజరైన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**సైనిక దుస్తుల్లో విలియం, హ్యారీ సోదరులు**

లండన్: క్వీన్ ఎలిజబెత్ అంత్యక్రియలు బ్రిటన్ వాసులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అశ్రునయనాల నడుమ సోమవారం లండన్‌లో నిర్వహించారు. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముతో సహా ప్రపంచవ్యాప్తంగా 2వేల మంది ప్రముఖులు రాణి అంత్యక్రియలకు హాజరయ్యారు. అంతకుముందు మిలిటరీ వేషధారణలో ప్రిన్స్ హ్యారీ క్వీన్స్ శవపేటికను మోశారు. ప్రిన్స్ విలియం, హ్యారీ, వారి దాయాదులతో పాటు, బ్రిటన్‌లో సుదీర్ఘకాలం పనిచేసిన చక్రవర్తిని గౌరవించే గంభీరమైన జాగరణలో లండన్‌లోని చారిత్రాత్మక వెస్ట్ మినిస్టర్ హాల్‌లో క్వీన్ ఎలిజబెత్ శవపేటిక చుట్టూ కాపలాగా నిలిచారు. కింగ్ చార్లెస్-III కుమారులు ప్రిన్స్ విలియం, హ్యారీతో పాటు ప్రిన్స్ ఆండ్రూ కుమార్తెలు ప్రిన్సెస్ బీట్రిస్, యూజీనీ, ప్రిన్సెస్ అన్నే పిల్లలు పీటర్ ఫిలిప్స్, జారా టిండాల్ ,ప్రిన్స్ ఎడ్వర్డ్ పిల్లలు లూయిస్, జేమ్స్ అక్కడకు చేరుకున్నారు. ప్రిన్స్ విలియం, హ్యారీ ఇద్దరూ సైనిక యూనిఫారంలో అంత్యక్రియలకు వచ్చారు. కింగ్ చార్లెస్ ఇద్దరు కుమారులు శవపేటిక పడి ఉన్న విశాలమైన వెస్ట్‌మిన్‌స్టర్ హాల్‌లో 15 నిమిషాల జాగారంలో మౌనంగా నిలబడ్డారు. శవపేటిక దాటి రాణికి నివాళులు అర్పించేందుకు వేలాది మంది ప్రజలు 24 గంటలకు పైగా వేచి ఉన్నారు. రాణి ఎలిజబెత్ అంత్యక్రియలు సమీపిస్తున్న సమయంలో భారీ లైన్ ముగింపుకు చేరుకున్న ప్పుడు చార్లెస్, విలియం లాంబెత్ బ్రిడ్జ్ దగ్గర దుఃఖశోకితులయ్యారు.



# విశాఖలో దోపిడీ కోసం అమరావతి గొంతునొక్కేస్తారా?



- ముఖ్యమంత్రే శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం హేయం
- ఎన్ఆర్ఐ యుఎస్ఎ కోఆర్డినేటర్ కోమటి జయరాం
- ఎమర్జెన్సీ రోజులను గుర్తుకుతెస్తున్న జగన్‌రెడ్డి: బోండా ఉమ
- మినోపోలిస్ లో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

మినోపోలిస్(యుఎస్ఎ): చంద్రబాబుపై ద్వేషంతో అమరావతిపై విషం చిమ్మటం మంచిది కాదని యుఎస్ఏ ఎన్ఆర్ఐ టిడిపి కోఆర్డినేటర్ కోమటి జయరాం పేర్కొన్నారు. అమెరికాలోని మినియా పోలిస్ నగరంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో భాగంగా 5వ మినీమహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎన్ఆర్ఐ యుఎస్ ఎ విభాగం కో-ఆర్డినేటర్ కోమటి జయరాం అధ్యక్షత వహించగా,ముఖ్య అతిధులుగా మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. అనంతరం జయరాం మాట్లాడుతూ విశాఖలో అవినీతి సామ్రాజ్యం నిర్మించటానికి అమరావతిని సమాధి చేయడం మంచిది కాదన్నారు. అమరావతి రైతులు పాదయాత్ర చేస్తే ఉత్తరాంధ్ర ప్రజలు చూస్తూ ఊరుకుంటారా అని సాక్షత్తూ ముఖ్యమంత్రే భావోద్వేగాలు రెచ్చగొడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం దారుణమన్నారు. అమరావతి గొంతునొక్కేందుకుమంత్రులు విఫలం కావడంతో ముఖ్యమంత్రే స్వయంగా రంగంలోకి దిగారని, ఎన్ని ప్రయత్నాలు చేసినా అంతిమ విజయం ధర్మానిదేనని జయరాం పేర్కొన్నారు.

**ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు: బోండా ఉమ**

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... దేవుళ్ళకు ప్రాంతాలకు అంటగడుతూ ఉత్తరాంధ్ర ప్రజలలో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు, ఇది రాష్ట్ర అభివృద్ధికి మంచిది కాదని అన్నారు. బ్రిటీష్ పాలన, ఎమర్జెన్సీ రోజులను జగన్‌రెడ్డి గుర్తుకు తెస్తున్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రజాస్వామ్య విలువలను మన్నా కలుపుతున్నారు. రాష్ట్రప్రభుత్వం న్యాయవ్యవస్థపై దాడి చేయటం సబబుకాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, శాసనసభకు గాని రాజధానిని మార్చే హక్కు మూడు రాజధానులు ఏర్పాటుచేసే అధికారం లేదు. జగన్‌రెడ్డి తుగ్లక్ చర్యలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలి. న్యాయ వ్యవస్థ ఇచ్చిన తీర్పును అమలుచేయాలనీ, అమరావతి రైతులు తమ న్యాయమైన హక్కుల కోసం పాదయాత్ర చేస్తున్నారు. రైతులను అవహేళన చేయటం మంచిది కాదన్నారు. తన రాజకీయ వికృత క్రీడతో ఉత్తరాంధ్ర ప్రజలను సమిధులుగా మార్చవద్దని కోరారు. జగన్‌రెడ్డి ప్రజా కంటకుడిగా చరిత్రలో మిగిలి పోకూడదని తెలిపారు. జగన్‌రెడ్డి తనమూర?పు నిర్ణయాలు మార్చుకొని రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలన్నారు.

**తప్పులను కప్పిపుచ్చుకోవడానికే మూడురాజధానుల నాటకం: మన్నవ**

మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ మూడేళ్ళలో జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన నేరాలు-ఘోరాలు, ధరల పెంపుతో ప్రజలను దోచుకున్న విధానాలు,పెంచిన పన్నులతో వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల దృష్టిని మార్చేందుకు 3రాజధానుల బిల్లును జగనరెడ్డి తీసు కొస్తున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా జగనరెడ్డి తప్పుడు లెక్కలు చెబుతున్నారు. ప్రజాస్వామ్య దేవాలయం లాంటి అసెంబ్లీలో వాస్తవ గణాంకాలను మరుగున పెట్టి తప్పుడు లెక్కలు చెప్పడం జగన్‌రెడ్డికే చెల్లిందన్నారు. జగనరెడ్డికి దోచుకోవడానికి ఏప్రాంతాలు లాభసాటిగా ఉంటాయి? ఆ ప్రాంత ప్రజల దృష్టిని ఎలా మరల్చాలి? తన నిర్ణయాలను వ్యతిరేకించిన వారిని ఎలా హింసించాలనే తప్ప రాష్ట్ర అభివృద్ధిపై అవగాహన లేకుండా 3 రాజధానులు అంటున్నారని అన్నారు. ప్రవాసాంధ్రుడు సాయి బొల్లినేని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని తిరిగి అధికారంలోకి తీసుకు రావటమే ప్రవాసాంధ్రుల లక్ష్యమన్నారు. అందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం సాంకేతిక విద్యపై తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్ల మేమంతా చంద్రునికో నూలు పోగులా అందగా నిలుస్తామని చెప్పారు.

సమావేశంలో ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని, భావోద్వేగాలు-ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న ముఖ్యమంత్రి, రాజధాని అమరావతిపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని, క్షీణిస్తున్న శాంతి భద్రతలు - ఆగని వేధింపులు - అక్రమ అరెస్టులు, సభ్యత్వ నమోదు-పార్టీ సంస్థాగత నిర్మాణం తదితర తీర్మానాలను చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ తెలుగుదేశం సభ్యులు రామ్ వంకిన, వెంకట్ జువ్వ, వేదవ్యాస్ అరవపల్లి, అజయ్ తాళ్లూరి తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అన్న పెట్టడంలో కూడా రాజకీయాలు చేస్తారా?

- ◆మూడు రాజధానులకు సౌత్ ఆఫ్రికా ఆదర్శం అంటావ్
- ◆మరి అన్నా క్యాంటీన్లకు తమిళనాడును ఎందుకు ఆదర్శంగా తీసుకోలేదు
- ◆లాభం ఉంటేనే సీఎం జగన్ పనులు చేస్తారు
- ◆ధర్మవరంలో ఆర్ఓ ప్లాంట్లు ద్వారా ప్రజలకు మంచినీరు ఇస్తాం
- ◆ధర్మవరంలో అన్నా క్యాంటీన్ ప్రారంభం సందర్భంగా పరిటాల శ్రీరామ్



ధర్మవరం: మూడు రాజధానుల విషయంలో తనకు సౌత్ ఆఫ్రికా ఆదర్శం అని చెబుతున్న సీఎం జగన్.. మరి తమిళనాడును చూసి కూడా అన్నా క్యాంటీన్లను ఎందుకు కొనసాగించలేదని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ సీఎం జగన్ ను ప్రశ్నించారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్ట ణంలో అన్నా క్యాంటీన్ సోమవారం శ్రీరామ్ ప్రారం భించారు. స్థానిక టీడీపీ నాయకులతో కలసి శ్రీరామ్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఇక్కడ ప్రజలకు ఉచితంగా అన్నం అందించేలా చూస్తామని టీడీపీ నాయకులు అన్నారు. ఈసందర్భం గా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పేద వాడి ఆకలి తీర్చేందుకు తమిళనాడులో అమ్మ క్యాంటీ న్లు ఏర్పాటు చేశారని.. అదే విధంగా గత ప్రభు త్వంలో చంద్రబాబు మన రాష్ట్రంలో కూడా అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. కానీ సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ క్యాంటీన్లను మూసివేశారన్నారు. అక్కడక్కడ టీడీపీ నేతలు దీనిని నడిపే ప్రయత్నంచేస్తున్నా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. తమిళనాడులో జయలలిత ప్రారంభించిన అమ్మ క్యాంటీన్లను వారి ప్రత్యర్థిగా ఉన్న స్టాలిన్ ముఖ్యమంత్రి అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని గుర్తుచేశారు. మరి ఏపీలో సీఎంజగన్ ఎందుకు ఇలా చేయలేదని నిలదీశారు. మూడు రాజధానులకు సౌత్ ఆఫ్రికాను ఆదర్శంగా తీసుకున్నామని చెప్పిన జగన్ పక్క రాష్ట్రాలను ఎందుకు ఆదర్శంగా తీసుకోలేదని ప్రశ్నించారు. సీఎం జగన్‌కు లాభం ఉన్న పనులు మాత్రమే చేస్తారని.. ప్రజలకు మంచి జరిగే పనులు ఆయనకు అవసరం లేదన్నారు. మరోవైపు రాప్తాడు నియోజక వర్గంలో టీడీపీ హయాంలోఅన్ని ప్రాంతాల్లో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజలకు మంచి నీరు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే వైసీపీ వచ్చిన తరువాత వాటిని తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాప్తాడు తరహాలోనే ధర్మవరం నియోజకవర్గంలో కూడా తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.





## రేపు బీసీ సాధికార సమితి కమిటీల ప్రమాణ స్వీకారం

### చంద్రబాబు నాయుడు, అచ్చెన్న రాక

విజయవాడ: తెలుగు దేశం పార్టీ రాష్ట్రస్థాయి బీసీ సాధికార సమితి కమిటీల ప్రమాణస్వీకారం ఈ నెల 21వ తేది బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ ఏ 1 కన్వెన్షన్ ఆవరణలో జరగనుంది. టిడి పి బీసీ సెల్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగే ఈకార్యక్రమానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామ కృష్ణుడు తదితర ప్రముఖులు హాజరుకానున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది హాజరు కానున్నారు. ఏ 1 కన్వెన్షన్ ఆవరణలో వేదిక నిర్మాణ పనులకు బీసీ సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి వాసంశెట్టి సత్య భూమి పూజ చేసి ప్రారంభించారు. బీసీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ యాదవ్, నాగబాబు, దీక్షిత్ తదితరులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఏ 2 జోక్యం వల్లే 104 వ్యవస్థ అస్తవ్యస్తం

### శాసన మండలిలో దీపిక్ రెడ్డి ధ్వజం



అమరావతి:రాష్ట్రంలో గ్రామీణప్రాంతాల్లో మొబైల్ వైద్య సేవలు అందించేందుకు ప్రవేశపెట్టిన 104 వ్యవస్థ ఏ 2గా పేరొందిన ఓ నేత అవినీతి కారణంగా అస్తవ్యస్తంగా తయారైందని తెలుగుదేశం శాసనమం డలి సభ్యులు దీపక్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శాసనమండలిలో 104 ద్వారా వైద్య సేవల అంశం చర్చకు వచ్చినప్పుడు దీపక్‌రెడ్డి మాట్లాడుతూ 74 రకాల మందులను రోగులకు ఉచితంగా ఇస్తున్నామని వైద్యశాఖ చెబుతున్న మాటలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రతి మండల కేంద్రంలోని గ్రామానికి నెలకు రెండుసార్లు 104 వాహనం వెళ్లాలి. కానీ సక్రమంగా గ్రామాలకు అంబులెన్స్‌లు వెళ్లట్లేదు. 104 ద్వారా చేయాల్సిన 9రకాల పరీక్షలు జరగట్లేదు. వాహనంలో 20 రకాల వైద్యసేవలని పైకి చెబుతున్నా ఆ స్థాయిలో పరికరాలేవీ కొత్త వాహనాల్లో అందు బాటులో లేవు.బీపీ మీటర్ కూడా లేదు. రోగ నిర్ధారణ పరీక్షణ యంత్రాలను కూడా తగ్గించేశారు. ఖరీదైన థైరాయిడ్ టెస్టును జాబితా నుంచి తొలగించేశారు. గతంలో 104 వాహనంలో ఒక డాక్టర్, నర్సు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టు, డ్రైవర్, వాచ్ మన్...ఇలా ఆరుగురు విధులు నిర్వహించగా వైసీపీ ప్రభుత్వం వచ్చాక సిబ్బందిని కుదించేశారు. ప్రస్తుతం 104 వాహనంలో డాక్టర్, డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాత్రమే ఉంటున్నారు. ఏ2 విజయసాయిరెడ్డి వియ్యంకుడికి చెందిన అరబిందోకి ఏరికోరి 104 బాధ్యతలు అప్పగించారు. ఒక్కో వాహనంపై నెలకు రూ. లక్షన్నర ఖర్చు చేస్తున్నామని చెబుతున్నారు. అదే నిజమైతే వాహనాల్లో బీపీ మిషన్ కూడా ఎందుకు లేదు?కనీసం జ్వరం, జలుబు బిళ్లలు కూడా సకాలం లో ఎందుకు అందివ్వలేకపోతున్నారని దీపక్‌రెడ్డి మంత్రి విడదల రజనీని నిలదీసారు.

# పోలీసులు తమ వైఖరి మార్చుకోవాలి : వర్ల కుమార్ రాజా

- పామర్రులో వర్ల కుమార్ రాజా నిరాహార దీక్ష భగ్నం
- అరెస్ట్ చేసి ఆస్పత్రికి తరలించిన పోలీసులు
- పోలీసులను అడ్డుకునేందుకు యత్నించిన టీడీపీ నేతల అరెస్ట్
- పామర్రు-విజయవాడ రహదారిపై టీడీపీ నాయకుల రాస్తారోకో
- దీక్ష విరమించిన కుమార్ రాజా... అధినేత పరామర్శ



విజయవాడ: కృష్ణా జిల్లా పామర్రులో తెలుగుదేశం నేత వర్ల కుమార్ రాజా చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. అతడిని అరెస్టు చేసి వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన టీడీపీ శ్రేణులను పోలీసులు ఈడ్చేశారు. కుమార్ రాజాకు రక్షణగా నిలిచిన మహిళలనూ పక్కకు తోసేశారు. కుమార్ రాజాతో పాటుగా పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. కుమార్ రాజా అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ కార్యకర్తలు పామర్రు-విజయవాడ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**దీక్ష విరమించిన కుమార్‌రాజా**

వర్ల కుమార్ రాజా సోమవారం సాయంత్రం దీక్ష విరమించారు. మచిలీపట్నం ప్రభుత్వ ఆస్పత్రిలో రాజాకు నిమ్మరసం ఇచ్చి.. టీడీపీ నేతలు దేవినేని ఉమ, కొనకళ్ల నారాయణరావు దీక్ష విరమింపజేశారు. టీడీపీ శ్రేణులపై దాడులను ఖండిస్తూ వర్లకుమార్ 3 రోజులు దీక్ష చేశారు. వర్లకుమార్ రాజాను బలవంతంగా పోలీసులు ఆస్పత్రిలో చేర్చారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. వైసీపీ రాక్షస పాలనలో టీడీపీ శ్రేణులపై రోజురోజుకు పెరుగుతున్న దాడులకు నిరసనగా పామర్రులో వర్లకుమార్‌రాజా శనివారం నుంచి తన నివాసగృహంలో నిరవధిక దీక్ష చేపట్టారు. దీక్షను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గొట్టిపాటి లక్ష్మీదాస్ ప్రారంభించారు. దాడికి పాల్పడిన గుడివాడ ఎమ్మెల్యే ముఖ్య అనుచరులైన ఆచంట లక్ష్మోజీ, దుక్కిపాటి శశిభూషణ్‌లపై పోలీసులు తీసుకోకపోవడంపై గాంధీ మార్గంలో రాజా నిరసనకు దిగారు. ఇప్పటికైనా పోలీసులు బీసీ వర్గానికి చెందిన ఈశ్వరరావుపై దాడికి పాల్పడిన నిందితులపై కేసులో



నమోదుచేయాలని డిమాండ్ చేశారు. రాజా దీక్షకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్యే బోడెప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. టీడీపీ నేతలపై అక్రమంగా దాడులు చేస్తున్నా పోలీసులు నామమాత్రంగా కేసులు కడుతున్నారని, పోలీసులు తమ వైఖరి మార్చుకోవాలని టీడీపీ నేతలు హెచ్చరించారు. వైసీపీ శ్రేణులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిష్టిబొమ్మలను దహనం చేసినా కేసులు పెట్టడంలేదని టీడీపీ నేతలు తప్పుబట్టారు.

**వర్ల కుమార్‌రాజాకు టీడీపీ అధినేత చంద్రబాబు ఫోన్**

కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గ టీడీపీ బాధ్యులు వర్ల కుమార్ రాజాను టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. 'బడుగులను బతకనివ్వండి - ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అంటూ మూడు రోజులుగా కుమార్ రాజా చేస్తున్న నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. ఆయనను మచిలీపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా వర్ల కుమార్ రాజాకు చంద్రబాబు ఫోన్ చేసి పరామర్శించారు. పోలీసులు అరెస్ట్ చేసిన తీరును చంద్రబాబు ఖండించారు. బడుగు వర్గాలపై దాడులకు వ్యతిరేకంగా కుమార్ రాజా చేపట్టిన పోరాటాన్ని అభినందించారు. ఈ తరహా పోరాటాలతో ప్రజల్లో చైతన్యం తేవడంతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావొచ్చన్న అభిప్రాయాన్ని చంద్రబాబు వ్యక్తం చేశారు.

# పోలీసులతో ప్రభుత్వాన్ని ఎన్నాళ్లు నడుపుతారు?



- తెలుగు రైతు విభాగం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి
- ప్రభుత్వానివి రైతు వ్యతిరేక విధానాలంటూ నిరసన
- అడ్డుకున్న పోలీసులు... ఆగ్రహం వ్యక్తం చేసిన నేతలు

అమరావతి: అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత నెలకొంది. తెలుగు రైతు విభాగం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి యత్నం జరిగింది. ప్రభుత్వానివి రైతు వ్యతిరేక విధానాలంటూ నిరసన తెలుపుతూ తెలుగురైతు అధ్యక్షుడు మార్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. దీంతో సచివాలయం వద్ద రైతుల్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో రైతులు, పోలీసులకు మధ్య తోపులాట, వాగ్వాదం జరిగింది. దీంతో పోలీసులు రైతుల్ని బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి సహా మిగిలిన నేతలను పోలీసులు అడ్డుకున్నారు. నేతలను పోలీసులు ఈడ్చుకెళ్లి వాహనాల్లో స్టేషన్కు తరలించారు. ఈ నిరసనలతో సచివాలయానికి వెళ్లే మార్గంలో ట్రాఫిక్ స్తంభించింది. మంత్రులు, వైకాపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వాహనాలు ఆగిపోయాయి. దీంతో ఎస్కార్ట్ వాహనాల సైరన్ల మోతతో అసెంబ్లీ పరిసరాలు మారుమోగాయి. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజెప్పే ఉద్దేశంతో చేపట్టిన నిరసనను పోలీసులు అడ్డుకోవడాన్ని టీడీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. పోలీసులతో ప్రభుత్వాన్ని ఎన్నాళ్లు నడుపుతారని సీఎం జగన్ ఉద్దేశించి ప్రశ్నించారు. నిరసన తమ హక్కు అని చేతగానితనంతో తమను అరెస్టు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# అధికారులు అత్యుత్సాహం తగ్గించుకోవాలి : బీద రవిచంద్ర

● కార్యకర్తలను వేధించడంలో వైసీపీ నేతలను మించిపోతున్నారు

● ప్రైవేటు కేసులతో న్యాయపోరాటానికి సిద్ధం

**కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలి**



ఉదయగిరి: టీడీపీ కార్యకర్తలను వేధించడంలో పోలీసులు, ఎమ్మార్వోలు వైసీపీ నేతలను మించి పోతున్నారని, వేధించే అధికారులపై తాము ప్రైవేటు కేసులతో న్యాయపోరాటం చేస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర హెచ్చరించారు. ఉదయగిరి నియోజవర్గం, కలిగిరి మండల కేంద్రంలోని బొల్లినేని క్యాంప్ కార్యాలయం నందు పార్టీ సభ్యత్వ నమోదు, ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్, బాదుడే - బాదుడేపై క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచల బాబుయాదవ్, తూర్పు రాయలసీమ శాసనమండలి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, 8 మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశ అనంతరం మీడియాతో బీద మాట్లాడుతూ... 2019 ఎన్నికల తర్వాత జరిగిన గ్రామపంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల్లో గెలువు సాధించేందుకు వైసీపీ అవకతవకలకు పాల్పడింది. ఓటర్ లిస్టులలో మార్పులు, చేర్పులపై స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ టిడిపి నేతలు ఎంత తిరిగినా అధికారులలో చలనం లేదు. ఓటర్ లిస్టులలో తెలుగుదేశం పార్టీ నేతలు సూచించిన మార్పులు చేర్పులను అధికారులు పెండింగ్‌లో ఉంచుతున్నారు. కేవలం వైసిపి నేతల సూచనలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. గ్రామాల వారీగా, బూత్‌ల వారిగా యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ నేతలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మండల పార్టీ నేతలతో సమన్వయం చేసుకుంటూ ఓటర్ లిస్టుల అవకతవకలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

2023 మార్చిలో రామన్న శాసనమండలి ఎన్నికలకు సంబంధించి కొత్త ఓటర్ల నమోదుపై తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలి. తూర్పు రాయలసీమ శాసనమండలి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించుకోవాలని కోరారు.

ఉదయగిరి నియోజకవర్గంలో సెప్టెంబర్ 21న జలదంకి,కలిగిరి మండలంలో, 26న ఉదయగిరి, సీతారాంపురం మండలాల్లో, 27న వరికుంటపాడు, దుత్తలూరు 28న కొండాపురం వింజమూరు మండలాలలో పార్టీ సమావేశాలు నిర్వహించను న్నామన్నారు. వైసిపి ఎన్నికల నిర్వహణ తీరు గమనిస్తున్నాం, దానికి తగ్గట్టుగా టిడిపి నేతలు సిద్ధం కావాల్సిన అవసరం ఉంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఉదయగిరిలో టీడీపీ గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

● బాపట్లలో వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



బాపట్ల: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ బస్సు చార్జీల పెంపు సమస్యలు గురించి ప్రజలకు వివరిస్తూ బాపట్ల మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మర్రిపూడి గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ ముఖ్య అతిథిగా పాల్గొని తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాల మీద కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో వర్మ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ చేతకానితనంతో నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదలపై పెనుభారం మోపిందన్నారు. మద్యం, ఇసుక అక్రమ రవాణా చేసి వైసీపీ నాయకులు కోట్లు కొల్లగొడుతున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రేషన్ షాపుల్లోనే బియ్యంతో పాటు, పప్పు, పంచదార వంటి నిత్యావసర వస్తువులు కూడా తక్కువ ధరకు ఇచ్చేవారు. నేడు బియ్యం కూడా సరిగా ఇవ్వని పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు ఇచ్చే పండుగ కానుకలు ఎత్తేసి వారికి పండుగ సంతోషలను దూరం చేశారు. అసలే కరోన సంక్షోభంలో ఉపాధి కోల్పోయి అల్లాడుతున్న రోజువారీ కూలీలకు ఇసుక కొరతతో రోడ్డున పడేశారు. చెత్త పాలనతో చెత్త పన్ను పేరుతో ప్రజల దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇస్తామని ప్రచారాలు చేసుకొంటూ నిబంధనలు పేరుతో సగం మందికి పైగా పథకాలు ఎత్తేశారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో అసలు విద్యుత్తు ఛార్జీలు పెంచకుండా అసలు కోతలు లేకుండా కరెంట్ సరఫరా చేశాం. రాష్ట్రం గాడిన పడి ప్రజల జీవితాలు బాగుపడాలంటే నారా చంద్రబాబు నాయుడిని మరలా ముఖ్యమంత్రిని చేయాలని నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాతజయప్రకాష్ నారాయణ, ముక్కమల సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి, అమర్, రమేష్ రెడ్డి, అంజిరెడ్డి, కోటేశ్వరరావు, సుబ్బరాజు, శంకర్‌రాజు, గుమ్మడి సత్యం, ఆచంటఅమరేష్, చింతమనేనిశ్రీనివాస్, బాబ్జి, మాణిక్యారావు, సంసన్, బడుగు నాగేశ్వరరావు, సాంబశివరావు, బాబు, మరీదు వెంకటేశ్వరరావు, ఇనగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాగ్రహ దీక్ష విజయవంతం చేయండి

● శ్రేణులకు దేవగుడి భూపేష్‌రెడ్డి పిలుపు



కడప: విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 23న కడప కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న విద్యా ఆగ్రహ దీక్షను విజయవంతం చేయాలని జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులు అందరికి ఫీజు రీయింబర్స్ మెంట్ వర్తింప చేయాలని, ఎయిడెడ్ విద్య వ్యవస్థను పునరుద్దరించి పేదలకు ఉచిత విద్యను అందించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థికి విద్యా దీవెన వసతి దీవెన, అమ్మఒడి పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశనం



మార్కాపురం: గత ఎన్నికల ముందు ఒక అవకాశం ఇవ్వండి అని ప్రజలను ప్రాధేయపడి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులను, ఉద్యోగస్తులను, విద్యార్థులను రైతులను అన్ని వర్గాలు కులాల వారిని ఇబ్బంది పెడుతూ పరిపాలన సాగిస్తున్నారని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నియోజకవర్గంలోని కొనకనమిట్ల మండలంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మాట తప్పం మడమ తిప్పను అంటూ ఎన్నికల సమయంలో ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి... నిత్యం అరాచక పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. మార్కాపురం జిల్లా సాధన కోసం రెండు నెలలు తెలుగుదేశం ఆధ్వర్యంలో వివిధ రకాల పోరాటం చేశాము అని కానీ జిల్లాల పునర్విభజనలో మార్కాపురం జిల్లా ఇవ్వకుండా ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల వారిని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగన్‌రెడ్డి పాలనలో రైతాంగం నిర్వీర్యం

● కొనకళ్ల నారాయణరావు హౌస్ అరెస్టు



మచిలీపట్నం: సోమవారం చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లనీయకుండా కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావును పోలీసులు ముందస్తుగా హౌస్‌అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... జగన్మోహన్‌రెడ్డి ఏమైతే రైతులకు హామీలు ఇచ్చి రైతుల ఓట్లతో గద్దెనెక్కి ఇప్పుడు ఆ రైతులనే వ్యవసాయం చేయకుండా చేసే పరిస్థితికి తీసుకొచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిక రైతులను రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి ఇప్పటి వరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సున్నా వడ్డీకి రుణాలు ఇస్తామంటూ ప్రచారం చేసిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఎంత మందికి రుణాలు మంజూరు చేసిందో చెప్పాలన్నారు. రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించడంతో జగన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు ఇంత వరకు ఎందుకు రైతుల ఖాతాల్లో జమ చేయలేదని ప్రశ్నించారు. రైతు సమస్యలపై చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తమను అడ్డుకోవడం దారుణమని, రైతు గొంతు నొక్కే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని కొనకళ్ల మండిపడ్డారు.

# వినుకొండలో తెలుగు రైతుల హౌస్ అరెస్టు



వినుకొండ: రాష్ట్ర తెలుగు రైతు ఆధ్వర్యంలో రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ సోమవారం తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని వినుకొండ నియోజకవర్గంలోని తెలుగు రైతులు చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకోవడంతో గుంటూరు - కర్నూలు జాతీయ రహదారిపై రైతులు ధర్నా దిగారు. ధర్నాకు దిగిన తెలుగు రైతులని పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి వినుకొండ పోలీసు స్టేషన్‌కి తరలించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజెప్పే ఉద్దేశంతో చేపట్టిన నిరసనను పోలీసులు అడ్డుకోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. తమ చేతగానితనంతోనే రాష్ట్రంలోని రైతాంగాన్ని సర్వనాశం చేశారని మండిపడ్డారు.

# దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్‌రెడ్డి వ్యాఖ్యలు

● మూడు రాజధానులనడం సిగ్గుచేటు
: టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్



కడప: జగన్‌రెడ్డి భర్తృహరి సుభాషితం చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని, నాడు ప్రతిపక్షనేతగా జగన్ అమరావతి నిర్మాణం ఒప్పుకొని నేడు ముఖ్యమంత్రిగా నిసిగ్గుగా, నిర్లజ్జగా పాలనా వికేంద్రీకరణ పేరిట మూడు రాజధానులనడం సిగ్గుచేటు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ మండిపడ్డారు. సోమవారం కడప హరి టవర్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అమరావతి రాజధానికోసం అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు తమ భూములు ఇచ్చారని, అలా కాకుండా కేవలం ఒక సామాజిక వర్గం వారే భూములు ఇచ్చారని ప్రచారం చేయడం బాధాకరమన్నారు. అమరావతిలో ఎస్సీలు 30 శాతం, రెడ్లు 25 శాతం, కమ్మలు 20 శాతం, బిసిలు 15 శాతం, బలిజలు 10 శాతం భూములు ఇచ్చినారని మండిపడ్డారు. జగన్ బొంకు పాలన వదిలి అమరావతి రాజధానిగా ప్రకటించి రైతుల పాదయాత్ర విరమింపజేయాలని హితవుపలికారు. నిజాం రాజులు, బ్రిటిష్ పాలనలో కూడా ఇంత అరాచక పాలన లేదని, హైకోర్టు తీర్పును ఆమోదించకుండా అమరావతి రాజధానిపై సుప్రీంకోర్టుకు వెళ్లడంతోనే అమరావతిపై జగన్‌రెడ్డి వివక్షత ఏపాటితో అర్థమౌతుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎంపీ సురేష్,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీ పారదర్శకంగా చేపట్టాలి : స్వరూప

అనంతపురం: జిల్లా వ్యాప్తంగా ప్రాజెక్టుల వారీగా అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్ల పోస్టులకు చేపట్టనున్న ఇంటర్వ్యూలను పారదర్శకంగా చేపట్టాలని తెలుగు మహిళ అధ్యక్షురాలు, మాజీ మేయర్ మదమంచి స్వరూప డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ.. జిల్లా అంతటా ఇప్పటికే వైకాపా నేతలు ఆయా పోస్టులకు ప్రజల నుంచి బేరసారాలు చేసినట్లుగా తెలిసిందన్నారు. పోస్టుకు ఇంత చెప్పున ఓ రేటు విధించినట్లు ప్రజలు వాపోతున్నారన్నారు. ప్రస్తుతం జరగనున్న అంగన్వాడీ పోస్టుల నియామకాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా జిల్లా యంత్రాంగం తగు జాగ్రత్తలు తీసుకొని అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# షాది తోఫాకు నిబంధనలు పెట్టడం సరికాదు

● జహంగీర్ భాష ఆగ్రహం



బద్వేల్: షాది తోఫా, కళ్యాణమస్తులకు అనేక నిబంధనలు పెట్టడం సరికాదని కడప పార్లమెంటు తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ భాష పేర్కొన్నారు. సోమవారం స్థానిక సిద్ధవటంలో మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముస్లిం యువతుల వివాహాలకు షాదీ తోఫా, బీసీ,ఎస్సీ, ఎస్టీ ఇతర వర్గాలకు చెందిన పేద యువతుల వివాహాల కోసం కళ్యాణమస్తు పథకాలను ఇంత కాలం రద్దు చేయడం బాధాకరమని, వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు షాదీ తోఫా, కళ్యాణమస్తు పథకాలన్ని తిరిగి ప్రవేశపెట్టడుతూనే అనేక నిబంధనలు విధించడం దారుణమన్నారు. ఇంటి విద్యుత్ బిల్లు 300 యూనిట్లు, సొంత ఆటో కలిగి ఉండకూడదని, వివాహం చేసుకునే యువతి యువకులు ఇరువురికి పదో తరగతి పాస్ అయ్యుండాలనే నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అమలు జరిగిన దుల్హన్ పథకం, పెళ్లి కానుక పథకాలకు ఎటువంటి నిబంధనలు విధించ లేదన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు నిబంధనలను సడలించి పేద బడుగు బలహీన వర్గాల వారికి పథకం అందేలా చూడాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికలలో ముస్లిం మైనారిటీ ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.

# జనావాసాల మధ్య తిరుగుతున్న వణ్యప్రాణుల్ని తరలించండి

● కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు



పార్వతీపురం: మన్యం జిల్లాలో ప్రజల ప్రాణాలు, పశువులును కబళిస్తున్న పులిని, కురుపాం నియోజకవర్గంలో ప్రజల ఆస్తులను ప్రాణాలు తీస్తున్న ఏనుగులను జనం మధ్య నుంచి వెంటనే తరలించాలని అరకు పార్లమెంట్ ఇటీడీపీ ఇన్‌ఛార్జ్ గుమ్మడి సంధ్యారాణి స్థానిక కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా కురుపాం ఇన్‌ఛార్జ్ జగదీశ్వరి, పార్వతీపురం ఇన్‌ఛార్జ్ బొబ్బిలి చిరంజీవులు, రాష్ట్ర టీడీపీ వైస్ ప్రెసిడెంట్ భంజ్ దేవ్‌లతో కలిసి వినతిపత్రం అందజేశారు.

# 61 రోజుల చిన్నారుల దీక్ష

**• మంత్రి ఉషశ్రీ చరణ్‌పై ధ్వజం**



కళ్యాణదుర్గం: తమ పాఠశాలను పొరుగూరిలో విలీనం చేయకూడదని చిన్నారులు 61 రోజుల నుంచి చేస్తున్న దీక్షకు టీడీపీ, సిపిఎం పార్టీలు సంఘీభావం తెలిపి న్యాయ పోరాటమైనా చేసి చిన్నారులు న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లా కుందుర్పి మండలం మాయదార్ల పల్లి గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాలను పక్కనే నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న బసాపురంకు మారుస్తున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో అప్పటినుంచి మాయదారులపల్లి పాఠశాలకు కంచెవేసి విద్యార్థులు తల్లిదండ్రులు దీక్ష చేపడుతున్నారు. పాఠశాలకు వెళ్లకుండా పాఠశాల ముందు బైఠాయించి తమ నిరసనను 61 రోజుల నుంచి కొనసాగిస్తున్నారు. మాయదారులపల్లి నుంచి బసాపురం వెళ్లాలంటే నాలుగు కిలోమీటర్లు పక్కన పొలాల్లో ఉండే మరో కాలనీ నుంచి వెళ్లాలంటే ఏడు కిలోమీటర్లు వచ్చి పోవడానికి 14 కిలోమీటర్లు పిల్లలు ఎలా నడిచి వెళతారని ఇలా అయితే తమ చదువులే వదులుకోవాల్సి వస్తుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం మై ఎన్నిసార్లు అధికారులు స్థానిక మంత్రి ఉషశ్రీచరణ్ తో మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి పోరాటానికి మద్దతుగా కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు సిపిఎం జిల్లా నాయకుడు రాంభూపాల్‌రెడ్డి తమ నాయకులతో వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఉమా మహేశ్వర నాయుడుకు తమ సమస్యలను ఏకరవుపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి సిపిఎం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఈ నియోజకవర్గానికి చెందినదైనా ఈ సమస్య పట్ల స్పందించకపోవడం సిగ్గుచేటని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. న్యాయపోరాటమైన చేసి పాఠశాలను ఇక్కడే ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు విద్యార్థులకు హామీ ఇచ్చారు. గత ఏడాది నాడు నేడు కార్యక్రమం కింద రూ.40 లక్షలు ఇచ్చి పాఠశాలను ఆధునికరించారని అన్ని వసతులు ఉన్నాయని ఏమాత్రం వసతులు లేని పక్కనే ఉన్న బసాపురం పాఠశాలకు వెళ్ళమానడం దుర్మార్గమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం: తిరుమలశెట్టి శ్రీను

**• పాదయాత్రలో పాల్గొన్న ఎస్టీసెల్ నేతలు**



బాపట్ల: అమరావతితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, టిడిపి బాపట్ల పార్లమెంటు ఎస్టీసెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీను పేర్కొన్నారు. అమరావతి నుండి అరసవెల్లికి దేరిన అమరావతి రైతుల మహాపాదయాత్ర 2.0కు ఆయన సంఘీభావం తెలిపారు. గత మూడు రోజుల నుంచి వేమూరు నియోజకవర్గం కొల్లూరు నుంచి రేపల్లె నియోజకవర్గం పెనుమూడి వరకు సాగిన పాదయాత్రలో పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే రాజధాని అమరావతితోనే సాధ్యమని, నాడు ప్రతిపక్షంలో ఉండగా ఎన్నికలకు వెళ్లే ముందు బైబిల్, కురాన్ మీద ప్రమాణం చేసి మరీ నా రాజధాని అమరావతినే అని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన జగన్‌రెడ్డి, నేడు మాట తప్పి మూడు రాజధానుల అంటూ మోసం చేయడం దారుణమన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతులు స్వచ్ఛందంగా రాజధాని నిర్మాణం కోసం 33వేల ఎకరాల భూమిని త్యాగం చేశారని, ఆ భూమిని అభివృద్ధి చేస్తే రాజధాని నిర్మాణం, విదేశీ కంపెనీలు, పెట్టుబడులతో పాటు యువతకు పుష్కలంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు సమకూరేవన్నారు. అమరావతిని అభివృద్ధి చేయమని హైకోర్టు ఆదేశాల జారీచేసినప్పటికి మూర్ఖంగా మూడు రాజధానులు అంటూ మోసం చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, భావితరాల భవిష్యత్తు తెలుగుదేశంపార్టీతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికలలో అన్ని వర్గాల ప్రజలు జగన్‌రెడ్డి నీ పదవి నుంచి సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీసెల్ వైస్ ప్రెసిడెంట్ ఇండ్ల శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ బీసి సెల్ అధికారప్రతినిధి సెల్వం, పార్లమెంట్ ఎస్టీ సెల్ అధికారప్రతినిది కొమరాగిరి నాగేశ్వరరావు, కనగాల శ్రీను, నక్కా వెంకటేశ్వరరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు జగన్‌రెడ్డి వెన్నుపోటు : కాలవ శ్రీనివాసులు

**• రాయదుర్గంలో బాదుడే బాదుడు**



రాయదుర్గం: వెనుకబడిన వర్గాలే, తమ పార్టీకి వెన్నెముక అని నమ్మబలికిన జగన్మోహన్ రెడ్డి బీసీ సంక్షేమంలో భారీగా కోతలు విధిస్తూ వారికి అడుగడుగునా వెన్నుపోటు పొడుస్తున్నాడని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. బాదుడే.. బాదుడు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం ఆయన రాయదుర్గం పట్టణంలోని 8వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల స్థితి గతులను విచారించి, ఈ ప్రభుత్వంలో వారికి ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. వైకాపా పాలనలో బీసీ కార్పొరేషన్ నిస్తేజంగా మారిందని, తద్వారా వేలాది మంది బీసీలకు అందాల్సిన స్వయం ఉపాధి పథకాలు, సబ్సిడీ రుణాలు అందడం లేదన్నారు. వైసిపి పాలనలో ఆర్భాటంగా ప్రచారం చేసుకొంటున్న నేతన్న నేస్తం, జగనన్న చేదోడు పథకాల్లో ఆయా వృత్తుల్లో ఉన్నవారిలో సగం మందికి కూడా లబ్ధి చేకూరడం లేదన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 70 వేల మంది చేనేత కార్మికులు ఉంటే 2019-20లో 27,330 మందికే పథకం వర్తించిందన్నారు. ఈ ఏడాది లబ్ధిదారుల సంఖ్యను మరింత కుదించి కేవలం 25,540 మందికి మాత్రమే సహాయం అందించారన్నారు. దీని వల్ల దశబ్దాల కాలంగా చేనేత మగ్గాలనే నమ్ముకొని దుర్భర జీవనం సాగిస్తున్న వేలాది మంది నేతన్నలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లకు అందిస్తున్న సాయం కూడా చాలామందికి దక్కడం లేదన్నారు. తెలుగుదేశం పాలనలో ఆదరణ పథకం ద్వారా ఆయా వర్గాల వారికి అందించే ఆధునిక వృత్తి పనిముట్లను ఇప్పుడు ఇవ్వడం లేదన్నారు.

## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు తొలగించడం దారుణం

జగన్‌రెడ్డి నయవంచక పాలనలో ఒక్కో బీసీ కుటుంబం, ఒక్కో దీనగాధను వినిపించే దుస్థితి ప్రస్తుతం నెలకొనిఉందని కాలవ దుయ్యబట్టారు. స్థానిక 8వ వార్డులో తిప్పేస్వామి అనే రజకుడు గార్మెంట్స్ పరిశ్రమలో ఇస్త్రీనే వృత్తిగా చేస్కొని జీవిస్తున్నారన్నారు. తన వృత్తికి కరెంట్ అవసరమైనందున అతను 300 యూనిట్లకుపైగా వినియోగించకతప్పదని తెలిపారు. గతంలో వితంతువు అయిన తల్లికి వచ్చే ఫించన్ తీసేయడంతో పాటు వారి కుటుంబానికి ఉన్న తెల్ల రేషన్ కార్డును ఇటీవల తొలగించారన్నారు. వారి కుటుంబంలో పిల్లలకు అమ్మఒడి సాయం కూడా రావడం లేదన్నారు. ఇలా హక్కుగా రావాల్సిన సహాయాలను కూడా కేవలం సాంకేతిక కారణాలతో ఆ కుటుంబం కోల్పోవడం జగన్ రెడ్డి దుర్నీతికి ప్రబల సాక్ష్యంగా నిలుస్తోందన్నారు. ఇంటి వైశాల్యం ఎక్కువ ఉందని కొందరికి, ఎప్పుడో విడిపోయిన కుటుంబ సభ్యుల ఆస్తులను కూడా వారి లెక్కల్లో చూపి మరికొందరికి ఇలా తలా తోక లేని కారణాలతో అర్హులైన ఎందరికో ప్రభుత్వం సహాయం తొలగించడం అన్యాయమన్నారు. బీసీల జీవితాలు వాలంటీర్ల చేతిలో నలిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ అంటూ నిండా ముంచారు

● జగ్గయ్యపేటలో శ్రీరామ్ తాతయ్య ఆగ్రహం



జగ్గయ్యపేట: ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి పేదలను నిండా ముంచేశారని టీడీపీ జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసరల ధరలతో పాటు పెంచిన విద్యుత్ ఛార్జీలు, బస్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పెనుగంచిప్రోలు మండలం కొల్లికుళ్ళ సుబ్బాయిగూడెం గ్రామాలలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలకు పరిష్కార మర్గాలు చూపించారు. అనంతరం శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ... టీడీపీ హయాంలో గ్రామాల అభివృద్ధి వేగంగా జరిగిందని, రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్ల ఏర్పాటు వంటి వాటిపై ప్రధానంగా దృష్టి పెట్టామన్నారు. అర్హత ఉన్న వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక సంక్షేమం పేరుతో దోపిడీకి పాల్పడుతూ... రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని అన్నారు. పేదలను అడుగుగడునా మోసం చేస్తున్న జగన్‌రెడ్డికి పాలించే అర్హత లేదని వెంటనే ఆయన పదవీకి రాజీనామా చేయాలన్నారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్న శ్రీరామ్ తాతయ్య రాబోయే రోజుల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్టాబత్తిన చిట్టిబాబు, మాదినేని వెంకట్రావు, వెల్ది శ్రీనివాసరావు, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు(పెద్దబ్బాయి), వడ్లముడి వేంకటేశ్వరప్రసాద్, వెల్ది అప్పారావు, బొల్లం వెంకటనారాయణ, రెక్కల ప్రభాకర్, వెల్ది అశోక్, గాలం లింగయ్య, జమ్ముల లక్ష్మీ నరసింహారావు, కామరాజుగడ్డ రాజశేఖర్, కుంటముక్కల ప్రకాష్, అయిలపోగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి రెచ్చిపోయిన వైసీపీ రౌడీలు

● పులివెందులలో టీడీపీ నేత పరమేశ్వర్‌రెడ్డి హత్య



పులివెందుల: కడవ జిల్లా పులివెందులలో వైసీపీ రౌడీలు మరోసారి రెచ్చిపోయారు. టీడీపీ నేత పెద్ద సోమప్పగారి పరమేశ్వ రరెడ్డి(52)ని దారుణంగా హత్య చేశారు. ఘటనపై స్థానిక టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల నియోజకవర్గం, సింహాద్రిపురం మండలం, దిద్దేకుంట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత పెద్ద సోమప్ప గారి పరమేశ్వర్ రెడ్డిని వైసీపీ రౌడీ మూకలు సోమవారం ఉదయం అతి కిరాతకంగా, దారుణంగా హత్య చేశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డిలు సోమవారం మధ్యాహ్నం పరమేశ్వర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర లీగల్ సెల్ కార్యనిర్వ కార్యదర్శి గద్ద గుర్రప్ప, తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహ కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బరాయుడు, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెబుతారా?

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ చంద్ర శేషు

జంగారెడ్డిగూడెం: అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ చంద్ర శేషు వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధమైన పదవీలో ఉన్న జగన్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగానే పచ్చి అబద్ధాలు మాట్లాడుతూ ప్రజల్ని పక్కదారి పట్టిస్తున్నారని, పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 6,16,323 మందికి ఉద్యోగాలు కల్పించామని జగన్‌రెడ్డి చెప్పడం వింతగా ఉందని, అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా చెప్పకుండా ఇన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం హాస్యాస్పందంగా ఉ ందన్నారు. ఒకపక్క సంక్షేమ పథకాలు చేశానంటూ కొర్రీలు వేస్తూ మరొకపక్క పెద్దఎత్తున ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం ముఖ్యమంత్రి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెబుతన్న జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని పరిపాలంచే అర్హత లేదన్నారు.

# బడుగులను బ్రతకనివ్వండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి: సౌమ్య

● వర్ల కుమార్ రాజా దీక్షకు సంఘీభావం



పామర్రు: బడుగులను బ్రతకనివ్వండి... ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అంటూ టీడీపీ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. బలహీన వర్గాలకు జరుగుతున్న దాడుల్ని ఖండిస్తూ పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు ఆమె సంఘీభావం తెలిపారు. అనంతరం సౌమ్య మాట్లాడుతూ... వర్ల కుమార్ రాజా గత మూడు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారని, బడుగు, బలహీనర్గాలకు న్యాయం చేయాలని కోరుతూ దీక్ష చేపట్టడం జరిగిందని, ఈ ప్రభుత్వంలో దళితులపై అనేక దాడులు జరుగుతున్నాయని, దళితుల్ని జగన్‌రెడ్డి కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారని అన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి... దళితులపై జరుగుతున్న దాడులు పట్ల ఎందుకు స్పందించడం లేదో చెప్పాలి. మాస్క్ అడిగినందుకు విశాఖలో డాక్టర్ సుధాకర్‌పై పిచ్చోడునే ముద్ర వేసి ఆయన మరణానికి కారణమైయ్యారని, మాస్క్ పెట్టుకోలేదు కిరణ్ అనే యువకుడిని ఏ విధంగా చంపారో, అక్రమ ఇసుక రవాణా అడ్డుకున్నందుకు దళిత యువకుడు ప్రసాద్‌పై దాడి చేయడం, ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో నాగమ్మ అనే మహిళ మీద పట్టపగలు హత్యాచారం చేయడం వంటి ఎన్నో ఘోరాలు ఈ మూడున్నరేళ్లలో జరిగాయని, హోమ్ మంత్రిగా మహిళలు వుండి కూడా ఒక్క సంఘటన మీద చర్యలు తీసుకోక పోవడం చాలా దురదృష్టకరమన్నారు. బడుగు, బలహీన వర్గాలపై దాడులకు పాల్పడుతున్న వారికి త్వరలోనే బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు.

# ప్రాథమిక హక్కులకు రక్షణ లేకుండా పోయింది

● టీఎన్ఎస్ఎఫ్ నేతల దీక్షకు సుగుణమ్మ మద్దతు



తిరుపతి: జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రాథమిక హక్కులకు రక్షణ లేకుండా పోయిందని తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు వారి సమస్యలను పరిష్కరిచమని దీక్ష చేపడితే పోలీసులు అనుమతించకపోగా టెంట్లు, కుర్చీలు తొలగించడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తిరుపతిలో టీఎన్ఎస్ఎఫ్ నేతలు చేపట్టిన దీక్షకు ఆమె సంఘీభావం తెలిపారు. విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే వారిని కూడా ప్రభుత్వం ఎక్కడెక్కడ అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పాఠశాల విలీనం పేరుతో వేలాది విద్యార్థుల్ని ప్రాథమిక విద్యకు దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా మెగా డీఎస్సీ ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఒక్క డీఎస్సీ ఏర్పాటు చేయకపోగా జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. జగన్‌రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయలని, లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు హేమంత్ కొట్టే రాయల్, అర్కే నాయుడు, ఆర్ సి మునికృష్ణ,బుల్లెట్ రమణ, ఊక విజయ్ కుమార్,రవి నాయుడు, చిన్న బాబు, మహేష్ యాదవ్, ఆనంద్ గౌడ్,రామ్మోహన్, త్యాగరాజు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తిరుపతి నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, కాళహస్తి నియోజకవర్గం అధ్యక్షులు కోబాకు లక్ష్మణ్, హేమంత్ చౌదరి, సుకుమార్, హేమంత్, జ్ఞానేష్, శివ,శ్రీరామ్. చరణ్, రవికుమార్, మౌనిష్, గణేష్, బిసన్న, బషీర్, తులసి తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదబాధితులకు అండగ బొరగం

● ఆర్థికసాయంతో పాటు 50 కేజీల బియ్యం, నిత్యావసరాలు, బట్టలు అందజేత



పోలవరం: బుట్టాయగూడెం మండలం, అంతర్వేదిగూడెం పంచాయతీ, బూరుగువాడ గ్రామానికి చెందిన సోయం వెంకటేశ్వరరావు, బట్టా బాబురావుకు చెందిన ఇళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైయ్యాయి. విషయం తెలుసుకున్న నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు వరామర్శించి ఆర్థికసాయంతో పాటు 50 కేజీల బియ్యం, నిత్యావసరాలు, పది జతల బట్టలు, దుప్పట్లు, కూరగాయాలు అందజేశారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పూసం ముక్కమ్మ, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు, పసుమర్తి భీమేశ్వరరావు, బొబ్బర ఎలీషా, రసూల్ ఖాన్, బట్టా ముత్యాలరావు, చిలకమూడి సుధాకర్, పూసం మంగరాజు, కొమరం మల్లేశ్వరరావు, సున్నం చంద్రమ్మ, సున్నం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి కోసం రోడ్డెక్కిన తెలుగు తమ్ముళ్లు

● జేడీ రాజశేఖర్ ఆధ్వర్యంలో రెండో రోజు నిరసన పాదయాత్ర

**సత్యవేడు:** రహదారి కోసం సత్యవేడు నియోజకవర్గం టీడీపీ తెలుగు తమ్ముళ్లు రోడ్డెక్కారు. తమ ప్రాంతంలో రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జేడీ రాజశేఖర్ ఆధ్వర్యంలో పలువురు పాదయాత్ర చేపట్టారు. సోమవారం ఉదయం బీర కుప్పం నుండి మొదలైన పాదయాత్ర కడివేడు, వజ్జవారి కండ్రిగ, జానకాపురం, రాజుల కండ్రిగ, వడ్డీ పాలెం, ఎస్.ఎస్ పురం మీదుగా మధ్యాహ్నానికి వెల్లూరు చేరుకుంది. అనంతరం అక్కడ భోజన విరామం తీసుకొని వెల్లూరు నుండి నాగలాపురం టౌన్‌కు చేరుకున్నారు. అనంతరం తాశీల్దార్‌కు



వినతిపత్రం అందజేశారు. జేడీ రాజశేఖర్ చేపట్టిన యాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో రైతు జీవితం అస్తవ్యస్తం

● కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం



కందుకూరు: వైసీపీ ప్రభుత్వ పాలనలో రైతుల జీవితాలు అస్తవ్యస్తంగా మారాయని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు మండలంలోని ఆత్మకూరు గ్రామంలో సోమవారం ఆయన మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దివి శివరాంతో కలిసి పర్యటించారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, తెలుగుదేశం పార్టీ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ఇంటింటికి తిరిగి వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అన్ని రకాల వస్తువుల ధరలు రెండు రెట్లు పెరిగాయన్నారు. కందుకూరు నియోజకవర్గంలో సామాన్యులకు దొరకని ఇసుక ఇక్కడ వైసిపి నాయకులకు మాత్రం ఆదాయ వనరుగా మారిందని, ప్రజలపై రకరకాల పన్నుల భారం మోపారని, సంక్షేమ పథకాల పేరుతో ఇంటింటికి గోరంత పంచి, తిరిగి రకరకాల పన్నుల పేరుతో కొండంత లాగేసుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. వైసిపి పాలనలో అభివృద్ధి అన్నమాటే లేకపోగా, అప్పులు తెచ్చి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, నాగేశ్వరరావు విమర్శించారు. అంతకుముందు గ్రామంలోకి వచ్చిన నాగేశ్వరరావుపై గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, రాచగల్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బెల్లం కృష్ణమోహన్, గ్రామ సర్పంచ్ నాలం గోవిందమ్మ, మన్నేదికోట గ్రామ సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు, మాజీ సర్పంచ్ అమరనేని రాములు, నెల్లూరు పార్లమెంట్ రైతు కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సుబ్బారావు, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి మద్దసాని మహేంద్ర, మండల బీసీ సెల్ అధ్యక్షుడు యానాది, దామచర్ల వెంకటేశ్వర్లు, సల్మాన్, కొల్లి అవినాష్, కొల్లి శ్రీనివాసులు, బండి వెంకటసుబ్బయ్య, బండి హరిబాబు, వాకా సుధాకర్ రెడ్డి, ఎస్ కే బాజీ, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, నియోజకవర్గం రైతు అధ్యక్షులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, చిమ్మిరి వెంకటేశ్వర్లు, తాటిపర్తి జాన్, అంచు పోగు వాసు, ఉలవపాడు ఎంపీటీసీ దార్ల యలమందమ్మ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కరించాలి : బండారు శ్రావణి శ్రీ



అనంతపురం: తాగునీటి సమస్య పరిష్కరించాలని శింగనమల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బండారు శ్రావణి శ్రీ డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఈ మేరకు ఆమె ఫిర్యాదు చేశారు. గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామం నందు పెన్నా నది నీటి ప్రవాహానికి పంచాయతీ త్రాగునీరు బోర్లు పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో గ్రామీణ ప్రజలకు త్రాగునీరు అంతరాయం ఏర్పడడంతో ప్రజల తీవ్రంగా త్రాగునీటి కష్టాలు ఉన్నందున కల్లూరు గ్రామపంచాయతీ నుండి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నటువంటి సత్యసాయి వాటర్ సప్లై నుండి కల్లూరు గ్రామపంచాయతీలో తాగునీరు కనెక్షన్ అందజేస్తే నీటి సమస్య ఉండదని అలాగే అధికారుల ఆధ్వర్యంలో శాశ్వత పరిష్కారం కొరకు గ్రామీణ పరిధిలో త్రాగునీరు బోర్లు వేయిస్తే నీటికి ఇబ్బందులు లేకుండా ఉంటుందని కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్‌కు ఆమె వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తిరువూరులో అన్నా క్యాంటీన్



తిరువూరు: పేదల కొట్టడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందని తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు అన్నం పెడుతుంటే చూసి ఓర్చుకోలేక అన్నా క్యాంటీన్లను మూసివేస్తున్నారని అన్నారు. ఎవరు ఎన్ని చేసినా తాము మాత్రం పేదలకు అన్నం పెట్టి తీరాతమన్నారు. సోమవారం నియోజకవర్గంలోని ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ వద్ద మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్‌తో కలిసి పేదలకు భోజనం వడ్డించారు. పేదలకు 5రూపాయలకే కడుపు నింపిన "అన్నం క్యాంటీన్‌లను వైసీపీ ప్రభుత్వం తొలగించడం దుర్మార్గమని నల్లగట్ల స్వామిదాస్ వ్యాఖ్యానించారు. అమ్మ పెట్టదు,తిననివ్వదు అనే తీరుగా వైసీపీ ప్రభుత్వం తీరు ఉందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధినేతకు ఘనస్వాగతం పలుకుదాం

● శ్రేణులకు బొజ్జల బృందమ్మ పిలుపు



తిరుపతి: టీడీపీ అధినేత చిత్తూరు పర్యటన నేపథ్యంలో శ్రేణులు ఘనస్వాగతం పలకాలని బొజ్జల బృందమ్మ పిలుపునిచ్చారు. మన నాయకుడు బొజ్జల గోపాలన్న లేకుండా మొదటిసారి ఇలా మాట్లాడుతున్నాను నాకు చాలా బాధగా ఉందని, ఏప్రిల్‌లో గోపాలన్న జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి ఇంటికి వచ్చిన చంద్రబాబునాయుడు గోపాలన్నతో ఆప్యాయంగా పలకరించి సుధీర్‌ని నా సొంత కుమారుడిలా చూసుకుంటా అని చెప్పడం జరిగింది. రేపు చిత్తూరు సబ్ జైలు నందు ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులను పరామర్శించడానికి వస్తున్న చంద్రబాబు నాయుడికి తిరుపతి ఎయిర్పోర్ట్ నందు ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, పార్లమెంట్, మండల, పట్టణ, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొహమ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



గుంటూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సోమవారం సాయంత్రం స్థానిక 2వ వార్డు ఇశ్రాయేలుపేట ఇందిరాగాంధీ బొమ్మ దగ్గర నుండి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గుంటూరు ఈస్ట్ ఇన్‌ఛార్జ్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి మొహమ్మద్ నసీర్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలకు తెలుసుకొని వైసిపి ప్రభుత్వం వల్ల ప్రజలు ఎంత నష్టపోతున్నారో, ప్రజల కష్టాన్ని ఎంత దోచుకుంటుందో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డు టిడిపి నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలి

● శ్రేణులకు గుండలక్ష్మీ దేవి సూచన



శ్రీకాకుళం: ఓటర్ల జాబితాపై టీడీపీ శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే గుండలక్ష్మీదేవి సూచించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ బూత్ కమిటీల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఓటరు కార్డులో తమపేరు ఆధార్‌తో అనుసంధానం అయ్యేలా చూసు కోవాలన్నారు. అలాగే పేర్ల మార్పు, చేర్పులపై కూడా దృష్టి సారించాలన్నారు. గతంలో నామినేషన్లు వేసిన తరువాత కూడా ఓటర్ల జాబితాలో అధికార పార్టీ నేతలు మార్పులు చేయించారని ఆరోపించారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో నిర్వహించాల్సిన సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్,డివిజన్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

# పొన్నూరులో కబ్జాకు గురైన జగనన్న కాలనీ

● పట్టించుకోని అధికారులు... పొలంగా మార్చిన వైసీపీ నేతలు



పొన్నూరు: పేదల ఇళ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డివి మాటలే తప్ప చేతలు శూన్యమని పొన్నూరు నియోజకవర్గ టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా పొన్నూరు మండలం నిడుబ్రోలులో పేదలకు పంపిణీ చేసిన జగనన్న ఇళ్ల స్థలాలను ఆ పార్టీకే చెందిన నేతలు కబ్జా చేశారు. సుమారు 4 ఎకరాలను ఆక్రమించుకుని వ్యవసాయం చేస్తున్నారు. ఇళ్లస్థలాలు కబ్జా చేసి పొలం వేసుకుంటే.. తాము ఇళ్లు ఎలా నిర్మించుకుంటామని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గృహనిర్మాణశాఖ అధికారులు నిత్యం అక్కడే ఉంటున్నా.. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై స్పందించిన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయిన వారు ఏం పట్టనట్లు వ్యవహరించడంతో సోమవారం టీడీపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ... నిడుబ్రోలు జగనన్న కాలనీ నందు పేదలందరికీ ఇళ్ళు పేరుతో వందల కోట్ల ప్రజాధనం దోచేశారని మండిపడ్డారు. ఎటువంటి మౌలిక సదుపాయాలు లేని ప్రాంతాల్లో వైసిపి నాయకులు జేబులు నింపడం కోసం నాడు ఇష్టారీతిన భూములు కొనుగోలు చేసి వాటిని తమ అనుయాయులకు కేటాయించి, రోడ్ల నిర్మాణం పేరిట మట్టిలో ప్రజాధనం దోపిడీ చేయటమే కాక పేదలకు కేటాయించిన ఒక్క సెంటు హద్దులు తీసేసి నేడు వరిపొలంగా మార్చి నాట్లు వేసి కబ్జాకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు టిడిపి పరిశీలకులు పెందుర్తి శ్రీనివాస్, గుంటూరు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు ఆకుల సాంబశివరావు, గుంటూరు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి తాడికొండ లక్ష్మి నారాయణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బందారు వంశీ కృష్ణ,పొన్నూరు పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్,పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, పొన్నూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు హిందూ సోంబాబు, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పటాన్ ఫైరజ్ ఖాన్, సీనియర్ నాయకులు మున్నంగి సుబ్బారెడ్డి, ఆరె వరప్రసాద్, తమను రవి, కోటి, సాయి కృష్ణ, చెన్నుపాటి భాస్కర్, వినోద్, షేక్ సుభాని, సురేష్, గొట్టిపాటి సాయి, చలమశెట్టి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై బాదుడే బాదుడు... దంచుడే దంచుడు

● పుత్తానరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిరసన



కమలాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడు.. దంచుడే దంచుడు అనే కొత్త వధ కాన్ని ప్రవేశపెట్టిందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పుత్తా నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరల పెంపుతోపాటు చెత్త పన్ను, ఇంటి పన్ను తదితరాల పేరుతో ప్రతి కుటుంబం నుంచి ఏడాదికి కనీసం లక్ష రూపాయిలు దోచుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం కమలాపురం మండలం నల్ల లింగయ్య పల్లె పంచాయతీలో గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజా వ్యతిరేక పాలనపై ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.


నాడు
నేడు
అమరావతి
అమరావతి అంతమే ఎజెండా
అధికారంలోకి వచ్చినప్పటి నుంచి
విషం కక్కడమే జగన్ పని

NTR TRUST
WE WORK THE TALK!

# న్యూట్రిఫుల్

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సమతుల్య ఆహారం, వ్యాయామంతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై సూచనలను అందిస్తుంది "న్యూట్రిఫుల్"

Nutriful

## న్యూట్రిఫుల్ ప్రయాణాన్ని ప్రారంభించండి

డైట్ ప్లాన్

ఫిట్‌నెస్ ప్లాన్

న్యూట్రాస్యూటికల్స్ సలహాలు

జీవనశైలి మార్పులు



మధుమేహ నియంత్రణ



కొలెస్ట్రాల్ నియంత్రణ



బరువు తగ్గడం లేదా పెరగడం

న్యూట్రిఫుల్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవడానికి స్కాన్ చేయండి

న్యూట్రిఫుల్ గురించి మరింత సమాచారం కొరకు
+91 888 111 0468కి
వాట్సాప్ చేయండి